


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం | 29 ఆగస్టు 2025 | పేజీలు 8


# ఆరోగ్యాంధ్ర కూటమి లక్ష్యం



**కూటమి సుపరిపాలనలో ప్రజలంతా ఆనందం**

**101 మందికి రూ.57.70 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు**

**లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి**

టంగుటూరు, మేజర్‌న్యూస్ : అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 101 మంది లబ్ధిదారులకు రూ.57.70 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి

మిగతా 6లో

# తప్పులు చేసిన వాళ్ళను వదలం

- అవినీతిపరుల ఆటలు కట్టిస్తాం
- సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్
- మెగా డిఎస్సీతో 16 వేల మందికిపైగా పారదర్శకంగా ఉద్యోగాలు
- నాడు నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన జగన్
- పింఛన్ల పంపిణీలో ఏపి దేశానికే ఆదర్శం
- పారదర్శకంగా బార్లు లైసెన్సులు కేటాయింపు
- మీడియాతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : తప్పులు చేసిన వాళ్ల వదలం, అవినీతిని పరుల ఆటలను కట్టిస్తాం, ఎంతటివారికైనా చట్టపర మైన చర్యలు తప్పవని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఒంగోలు వచ్చిన ఆయన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సుపరి పాలన సాగుతోందన్నారు. సూపర్ సిక్స్ పథ కాలు సూపర్ సక్సెస్ అయ్యాయి. ఎన్నడూ లేని విధంగా మెగా డిఎస్సీతో 16 వేల మందికి పైగా ఉద్యోగాలు పారదర్శకంగా ఇస్తున్నట్లు తెలిపారు. విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఎంతో నిబద్దతతో పని చేస్తున్నట్లు తెలిపారు. నాడు జగన్మోహన్‌రెడ్డి పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. జగన్

మిగతా 6లో



## జార్లపాలెంలో పర్యటించిన
# మంత్రి గొట్టిపాటి రవికుమార్

**రూ. కోటితో నిర్మించనున్న జార్లపాలెం-చెరువుకొమ్ముపాలెం తారురోడ్డుకు శంకుస్థాపన**

**రూ.20 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీరోడ్లు, సైడ్ డ్రైన్లు ప్రారంభం**

**అద్దంకి - కొణికి రోడ్డు నుంచి దాసులకాలనీకి రూ.30 లక్షల సీసీరోడ్డు ప్రారంభం**

**35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ**

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని జార్లపాలెం గ్రామంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం పర్యటిం చారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అద్దంకి కునికి రహదారి నుంచి దాసులకాలనీ వరకు 30 లక్షలతో సిసి రోడ్డు, గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం జార్ల పాలెం నుంచి చెరువుకొమ్ముపాలెం గ్రామానికి కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన తలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో అభివృద్ధి అంటే ఏమిటో చూపించిందన్నారు. 2వేలు పింఛన్‌ను 3 వేలు చేయటానికి జగన్‌కు అయిదేళ్లు పట్టిందని చంద్రబాబు నాయుడు ఒక్క సంతకంతో

మిగతా 6లో

# ప్రభుత్వ పథకాలకు అవసరమైన భూములను త్వరగా గుర్తించాలి



6 లో...

**అర్హులందరికి పెన్షన్లు అందేలా చూడాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

# శ్రీ నాగేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం



టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా పత్తిపాటి మధుబాబు, కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవంలో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చైర్మన్, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, దేవస్థానానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## పదవీ విరమణ మహోత్సవం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఈనెల 31న పదవీ విరమణ పొందునున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఇనగంటి శ్రీనివాసరావును పాఠశాల యాజమాన్యం సన్మానించింది. స్థానిక ఏవివి ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఇనగంటి శ్రీనివాస్ రావు ఈ నెల 31న పదవీ విరమణ పొందనున్న సందర్భంగా పాఠశాల యాజమాన్యం అధ్యక్షులు కే గంగాధర్, ఉపాధ్యక్షులు బి హరినాథ మురళి, కరస్పాండెంట్, కార్యదర్శి పులిపాటి రఘురాం, సంయుక్త కార్యదర్శి ఎస్ మురళీధర్, కమిటీ సభ్యులు పి సుబ్బారావు లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యడ్ల సత్యవతి అధ్యక్షతన గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. మంచి ఉపాధ్యాయుడిగా, మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా పాఠశాల యాజమాన్యం కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన వికలాంగులకు యథావిధిగా పెన్షన్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: అర్హులైన పెన్షనర్లకు యథావిధిగా ఒకటవ తేదీ నుండి ఇంటి వద్దకే సచివాలయం సిబ్బంది అందిస్తారని ఎంపీడీవో మహబూబ్ సుభాని అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండలం లో సదరం రివెరిఫికేషన్ లో 40% లేదా అంత కన్నా ఎక్కువ శాతం తాత్కాలిక వైకల్యం కలిగి ఉన్న పెన్షనర్ల కి సెప్టెంబర్ 1వ తేది న పెన్షన్ యథావిధిగా అందుతుంది అని ఆయన తెలిపారు. అదేవిధంగా సదరం రివెరిఫికేషన్ లో అనర్హులు గా తేలిని వారిలో 60 సంవత్సరాలు నిండిన 92 మందికి వృద్ధాప్య పెన్షన్,6 వితంతు పెన్షన్ గా మంజూరు అయ్యాయి వారికి 4 వేలు ఇవ్వబడును అని ఆయన తెలిపారు.



## వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: సిఐ సుబ్బరాజు

అద్దంకి, మేజర్‌న్యూస్: వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ సుబ్బరాజు అన్నారు. మండలంలోని నాగులపాడు గ్రామంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సిఐ సుబ్బరాజు సందర్శించారు. రాత్రి వేళల్లో పూజ అనంతరం కాపలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి సమస్య ఏర్పడిన దానికి పూర్తి బాధ్యత కమిటీ సభ్యులదేనని అన్నారు.




## మంత్రి ఆదేశాలతో మణికేశ్వరం బస్సు సర్వీసు ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం, మణికేశ్వరం గ్రామానికి ఏపీఎస్ఆర్టీసీ సదుపాయం లేక వృద్ధులు, విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామ టీడీపీ నాయకులు కరిముల్లా మరియు కొంతమంది గ్రామస్తులు కలసి సమస్యను గత నెలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం అధికారులు మణికేశ్వరం గ్రామానికి నూతన బస్సు సర్వీసును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి ఫ్లెక్సీలు చేతపట్టి కృతజ్ఞతలు తెలిపారు,. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, రూబేను, రవి, ఆదినారాయణ, కాలేషా, రఘుబాబు, సుధాకర్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికి తాగునీరు అందించటమే కూటమి లక్ష్యం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం గిద్దలూరు మండలం, దిగువమెట్ట తాండా గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ మంచినీటిని అందించే పైపులైన్ పనులను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు. మొదటగా పూజా కార్యక్రమంలో పాల్గొని, టెంకాయ కొట్టి జేసీబీ ద్వారా పనులను ప్రారంభిం చారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని అందులో భాగంగానే జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందించటమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, హనుమంత రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సర్పంచులు కడియం శేషగిరి, కర్నాటి రామసుబ్బారెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ నాయక్, శ్రీనివాస నాయక్, దప్పిలి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ రమణారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇంచార్జ్) కె. రాజశ్రీ, ఆరు మండలాల వ్యవసాయ అధికారులు విజయ భాస్కర్ రెడ్డి. మహబూబ్ బాషా, అబ్దుల్ రఫీక్, షేక్ మొహమ్మద్, శివ గంగ ప్రసాద్, మెర్సీ, సిబ్బంది కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఎరువులు అందక రైతులు ఇక్కట్లు: గోపాలం రాము



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వంతో అనుబంధంగా ఉన్న కూటమి ప్రభుత్వంలో కూడా ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎరువులు అందించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు గోపాలం రాము విమర్శించారు. గురువారం వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సాగు ప్రారంభించి 50 రోజులు గడుస్తున్నా ఎరువులు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సాగుకు ముందే కావాల్సిన ఎరువులు అందుబాటు లో ఉంచుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు చర్యలు తీసుకోకుండా తీరా పంటలు వేసిన తర్వాత ఎరువులు కొరత ఉన్నదని ప్రకటించడం దారుణమ న్నారు. సకాలంలో ఎరువులు అందుబా టులో లేక రైతులు అనేక ఇబ్బం దులు పడుతున్నారని అరకొరగా వచ్చే ఎరుగలను టిడిపి నేతలు పంచుకుంటున్నారు తప్ప,రైతులకు అందించడం లేదని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన ఎరువులు పూర్తిగా అందుబాటులో ఉంచి రైతులకు జగన్ ప్రభుత్వం ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో కూటమిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల విషయంలో అశ్రద్ధ వహించటం తగదని తక్షణం రైతులకు కావాల్సిన ఎరువులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ కె ల ద్వారా రైతులకు ఎరువులు అందించాలని ప్రభుత్వానికి రాము విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు పక్షంగా ఆందోళనకు దిగాల్సి ఉంటుందని గోపాలం రాము హెచ్చరించారు.

## పట్టణ తెలుగు యువత అధ్యక్షులుగా దొడ్డ దుర్గేష్‌రెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని స్వగృహం వద్ద పట్టణ తెలుగుదేశం నాయకులతో కలసి మార్కాపురం పట్టణ తెలుగు యువత అధ్యక్షునిగా దొడ్డ దుర్గేష్ రెడ్డిని నియమించి వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ 2024 సంవత్సరం జరిగిన శాసనసభ ఎన్నికల్లో నా విజయానికి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన దొడ్డ దుర్గేశ్ రెడ్డి కి మార్కాపురం పట్టణ తెలుగు యువత అధ్యక్షులుగా నియమించడం జరిగింది అని, భవిష్యత్తులో అతను పార్టీ కోసం మరింత కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా దొడ్డ దుర్గేశ్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీ మార్కాపురం పట్టణ తెలుగు యువత అధ్యక్షులుగా నియమించినందుకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి, సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా పార్టీ కోసం అనునిత్యము కష్టపడి, పార్టీ ప్రతి కార్యక్రమంలో పాల్గొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో పంటలకు మేలు




అద్దంకి, మేజర్‌న్యూస్: నానో యూరియా తో పంటలకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. నాగులపాడు మరియు వేలమూరిపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం గా వ్యవసాయాధికారి మాట్లాడుతూ అర లీటర్ నానో యూరియా ఒక బస్తా యూరియా తో సమానమని ,మాములు యూరియా వలన భూమిలో పంటలకు మేలు చేసే మంచి సూక్ష్మ క్రిములు ,వానపాములు చనిపోతున్నాయని, నానో యూరియా పిచికారి చేయడం వలన మందు పంట ఆకులపై పడి సమర్థవంతం గా పనిచేస్తున్నదన్నారు. మందు భూమి పై పడక పోవడం వలన భూమి లో పంటలకు మేలు చేసే జీవులు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మండలం లో ఎరువులు సంవృద్ధిగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. మండలంలో పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ప్రైవేట్ కంపెనీలు ఇప్పుడు ప్రోత్సహించి తరువాత మొఖం చాటేస్తారని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకురాలు చాందిని, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉదారత చాటుకున్న కలెక్టర్ మురళి

సూర్య ప్రతినిధి బాపట్ల: పర్చూరు మండలం చింతగుంటపాలెం గ్రామానికి చెందిన కంది అంజిరెడ్డికి రూ. 40 వేల విలువైన ఎలక్ట్రిక్ టూ-సీటర్ ట్రైసైకిల్ ను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి గురువారం తన కార్యాలయం లో అందజేశారు. గత కొన్ని ఏళ్లుగా స్పైన్ టీబీతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న అంజిరెడ్డి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించిన కలెక్టర్ 40వేల విలువైన ఎలక్ట్రిక్ టూ-సీటర్ ట్రైసైకిల్ ను అంజిరెడ్డి కి అందజేసారు. అంజిరెడ్డి ఆ ఎలక్ట్రిక్ సైకిల్ ను నడుపుతుంటే జిల్లా కలెక్టర్ ఎంతో ఆనందంతో ఉప్పొంగిపోవడంతో అవును ఆయన ఓ గొప్ప మనసున్న మంచి కలెక్టర్ అని పలువురు కలెక్టర్ మురళిని కొనియాడారు.



## యూరియాను అక్రమంగా నిలవ ఉంచితే వారిపై కఠిన చర్యలు

**- మండల వ్యవసాయ అధికారి**

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం డిప్యూటీ తాసిల్దార్ యన్. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి వి. నరేంద్రబాబు, కొల్లూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ యన్. నాగరాజు, కొల్లూరు మండల పరిధిలోని ఎరువుల షాపులను గురువారం తనిఖీ చేశారు. ఈ పాస్ మిషన్ లో ఉన్నటువంటి స్టాకు ఎరువుల రిజిస్టర్ లో ఉన్న స్టాకు, ఎరువుల షాపులో ఉన్న స్టాక్ కు సరి పోల్చినారు ఎరువుల బిల్లు పుస్తకము,ఎరువుల స్టాక్ రిజిస్టర్ ను, స్టాక్ బోర్డును పరిశీలించినారు. మండలడిప్యూటీ తాసిల్దార్ డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరైనా ఎరువులను ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా 30టన్నులు,డి.ఎ.పి 64 టన్నులు, కాంప్లెక్స్-20 టన్నులు, ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు కాబట్టి రైతులు ఎవరు కూడా ఆందోళన పడవద్దు అన్నారు. మండలంలో ఎవరైనా యూరియాను అక్రమంగా నిల్వ ఉంచితే యూరియా ఎన్ఫోర్స్ మెంట్ టీంకు తెలియపరచవలసిందిగాపోలీసు వారు తెలియజేశారు. ఈ తనిఖీ సమయంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి. వంశీ,గ్రామ వీఆర్వో రామారావు పాల్గొన్నారు.

# మరో విద్యుత్తు పోరాటానికి సన్నద్ధం కావాలి

**విద్యుత్ అమరవీరులకు ఘన నివాళి, ప్రతిజ్ఞలో వామపక్షాలు పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్కరణలు విరమించుకుంటే ప్రజాగ్రహం తో ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు. విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినంలో భాగంగా ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎంఎస్ సాయి, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ మరో విద్యుత్ పోరాటం పునరావృతం అయ్యే పరిస్థితులు నేడు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు ప్రజలపై పోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు జీతగానిగా విద్యుత్ సంస్కరణలు తెచ్చిన చంద్రబాబు మరోసారి అదే దారిలో నడుస్తున్నాడని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ గత పోరాట ఫలితంగా ప్రజలకు 20ఏళ్ల నుండి విద్యుత్ భారాల నుండి ఉపశమనం లభించిందని, జగన్ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీలతో కొత్త సంస్కరణలు తెచ్చి పెట్టడన్నారు. ఎన్నికలలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి ఇప్పుడు మరోసారి సంస్కరణలకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు ఇంటి బాధ పట్టటం ఖాయమని ఘాటుగా వ్యాఖ్యానించారు. సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి మాట్లాడుతూ సిపిఎంఎల్ నాయకులు ఆర్.మోహన్, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె.మాబు, సిపిఎం కార్యదర్శివర్గసభ్యులు జీవీ కొండారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె.మాబు, సిపిఐ ఒంగోలు నగరకార్యదర్శిశ్రీరామ్ శ్రీనివాసులు, నాయకులు నల్లూరి మురళి, ముత్తని అంజయ్య ఉప్పుటూరి ప్రకాశరావు, యం.ఏ.సలార్, ఏ.ఐ.వై.యఫ్ రాష్ట్రఅధ్యక్షులుయుగంధర్, ఏ.ఐ.యస్.యఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి, సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రమేష్, జిల్లా కమిటీ సభ్యుల వి.బాల కోటయ్య, కె.రమాదేవి, సీనియర్ నాయకులు పమిడి వెంకట్రావు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎస్.లలితకుమారి, న్యూడెమో క్రసీ నాయకులు బి.పద్మ, ఎల్.రాజశేఖర్, సిపిఎం నాయకులు జి.శ్రీనివా సులు తంబి శ్రీనివాసులు, టి.మహేష్ పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వినాయకచవితి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గణేష్ చతుర్ధిని పురస్కరించుకుని మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంసహా మండలంలోని గ్రామాల్లో ప్రజలు వినాయకచవితి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వినాయక మండపాలను విద్యుత్తు దీపాలంకరణ పచ్చని తోరణాలు వివిధ రకాల పూలతో అలంకరణ చేసి మండపాలలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠలపై గణపతులను ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఈ సందర్భంగా సిఎస్ పురంలో మెయిన్ రోడ్డు రాములవారి దేవస్థానం, సందుగడ్డ(పులిగడ్డ), మహాలక్ష్మమ్మ గుడి,హైస్కూలు రహదారి, వి.ఆర్.నగర్, శివాలయం బజార్, యెనిమెట్ట, పడమర బజార్,రహమత్ నగర్, యాదవబజార్ తదితర ప్రాంతాల్లో అదేవిధంగా గ్రామాల్లో గణపయ్యలను ప్రతిష్ఠించి వేదపండితులు ఉభయదాతలచే ప్రత్యేక పూజలుచేసి నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. వినాయకచవితి సంధర్భంగా మండలంలో గ్రామాల్లో ప్రజలు ఆనందంగా సంతోషంగా జరుపుకోవడం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తజనసందడి వాతావరణం నెలకొన్నది.

## 30న కెజిబివి టైపు4 వసతిగృహం ప్రారంభం: ఎంఈఓ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్ కళాశాల ఆవరణలో సుమారు 2కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం పూర్తిచేసుకున్న టైపు4 కేజీబివి బాలికల వసతిగృహం అదేవిధంగా సిఎస్ పురం కస్తూర్బాగాంధీ విద్యాలయంలో సుమారు 1.25కోట్ల రూపాయలతో నిర్మించిన ఇంటర్మీడియట్ విద్యార్థినుల కోసం నిర్మించిన అదనపు తరగతి గదులను ఈనెల 30వతేదీ శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభిస్తారని ఎంఇఓ రాజాలకొండారెడ్డి తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి విద్యాశాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నట్లు ఎంఇఓ తెలిపారు. శీలంవారిపల్లె గ్రామంలో 2019వ సంవత్సరం టిడిపి ప్రభుత్వంలో అప్పటి శాసనసభ్యులు కదిరి బాబురావు ప్రత్యేకంగా మంజూరు చేయించిన బాలికల వసతిగృహం నిర్మాణం పూర్తిచేసుకుని ఆరు సంవత్సరాలైనా గత ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ప్రారంభానికి నోచుకోకుండా గత ఆరు సంవత్సరాలుగా తీవ్రఇబ్బందులు పడుతున్న బాలికలకు వసతిగృహం ప్రారంభం కార్యక్రమం ప్రకటించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించిన నాగార్జునరెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాజకీయ కక్ష సాధింపులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై అక్రమ అరెస్ట్లు చేస్తున్న కూటమి ప్రభుత్వం, తాజాగా గిద్దలూరు మండల నాయకుడు బొర్రా కృష్ణ రెడ్డిని అక్రమ కేసులతో అరెస్ట్ చేశారు. ఈ విషయమై గిద్దలూరు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కె.పి.నాగార్జున రెడ్డి గురువారం గిద్దలూరు కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆయనతోపాటు గిద్దలూరు ఎంపిపి కడప వంశీధర్ రెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు మానం బాలిరెడ్డి, రాచర్ల మండల అధ్యక్షుడు యాళం మురళీకృష్ణ, గిద్దలూరు మండలఅధ్యక్షుడు బత్తెం ఓబులరావు, ఇతర సీనియర్‌నాయకులు పాల్గొన్నారు.





## ఆర్.ఎల్.పురం రోడ్డు దుస్థితి ఇదీ

చీమకుర్తి, మేజరన్యూస్: ఈ రోడ్డు వర్షం పడితే నరకం చూపిస్తోందని వాహనదారులు అంటున్నారు.. చీమకుర్తి మండలంలోని ఆర్.ఎల్.పురం గ్రామంలో రోడ్ల అధ్వానంగా తయారయ్యాయి. కోట్ల రూపాయలు గ్రానైట్ సెస్ ద్వారా వచ్చే ఆర్.ఎల్.పురం గ్రామానికి వెళ్ళే రోడ్డు అధ్వానంగా ఉంది. గ్రానైట్ లారీలు విచ్చలవిడిగా తిరిగి గుంతలు చేస్తున్నాయి ఈరోడ్ ద్వారా పలు గ్రామాలు (పులికొండ రావిపాడు భూసరపల్లి) తదితర గ్రామాలకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా, రోడ్డును బాగుచేయడానికి ఆర్.అండ్.బి. అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్ఎల్.పురం గ్రామంలోకి వెళ్లే దారికి ఇరువైపులా పలు గ్రానైట్‌కంపెనీలు గ్రానైట్ క్వారీలు చేస్తుంటారు. రోడ్డు దెబ్బతిని అధ్వాన్నంగా ఉన్న గ్రానైట్ కంపెనీలు వారు కూడా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుంటారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పలు గ్రామాలకు వెళ్లడానికి ఇదే మార్గం. కావున రోడ్డుకు మరమ్మతులు చేయించేందుకు ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని మాదాల వారి పాలెం, ఓబులక్కపల్లి గ్రామాలలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణాధికారి కె అరుంధతి మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో వేసినటువంటి పంటలు ఇన్సూరెన్స్ గడువు ఈ నెల చివరి వరకు మాత్రమే ఉందన్నారు.రైతులు వేసిన పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని కోరారు. రైతు వాటాగా కందికి పంటకి ఎకరాకి రూ.430, సజ్జ రూ.156,వరి పంటకు రూ.860, మిరప పంటకు రూ. 4500లు చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్స్ నందు నమోదు చేయించు కోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ






కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా అద్దంకి రంగబాబు, సభ్యులుగా షేక్ బారా ఇమామ్, ఎం.వెంకటసుబ్బయ్యలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ అధ్యక్షులు రంగబాబు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు పంటల పెట్టుబడికి రుణాలు విరివిగా ఇచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. రైతులు రుణాలు తీసుకొని తిరిగి సక్రమంగా చెల్లించాలని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన పాలక వర్గాన్ని పట్టణ టీడీపీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, కొట్టే నాగప్రసాద్, కోటా సురేష్, గుడిపాటి ఖాదర్, శాంతి శ్రీను, రిజ్వాన్, నజీముద్దీన్, రంగా, జంషీర్‌లు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలం లోని ఎనికపాడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఎనికపాడు గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మార్పీఎస్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో బైక్ర్యాలీ నిర్వహించారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగులుప్పలపాడు మండల టిడిపి అధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్, సంతనూతలపాడు మండల ఎంపీపీ బుదంగుంట విజయ నాగేశ్వరరావులు జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల ఫలాలను ఉపయోగించుకొని, ఉన్నతస్థానం చేరుకొని, గ్రామానికి, మాదిగ జాతికి మంచి పేరు తీసుకురావాలని నాగులుప్పలపాడు మండల టిడిపి అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్, సంతనూతలపాడు ఎంపీపీ బుదంగుంట విజయ తమ తమ ప్రసంగాలలో కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు 4వ డివిజన్ కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్, ఎం.ఈ.ఎఫ్ జిల్లా అడిషనల్ సెక్రటరీ లక్కేన బోయిన కోటేశ్వరావు, చీమకుర్తి కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, సంతనూతలపాడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాలపర్తి రవికుమార్ మాదిగ, సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి పాలపర్తి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అట్లూరి అశోక్ మాదిగ, అట్లూరి బ్రహ్మయ్య మాదిగ, పరుసు బుజ్జి, వంకాయల పాటి కోటేశ్వరరావు, అట్లూరి సుబ్బారావులు, మండల హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ పేరుపోగు రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, అద్దగు బొట్టు బాలకోటయ్య మాదిగ, బక్కా బ్రహ్మయ్య మాదిగ, ఎస్సీ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయంలో సాంకేతికతతో యువతకు ఉపాధి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కూటమి పాలనలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మగా మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం గిద్దలూరు మండలం, దిగువమెట్ట తాండా గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో, తాండాలో వెనుకబడిన షెడ్యూల్ క్యాస్ట్ కు చెందిన శ్రీరామ కిసాన్ ఎఫ్.ఎం.బి గ్రూప్ కన్వీనర్ కాట్రావత్ మాధవ నాయక్, మరియు వారి గ్రూప్ సభ్యులకు 80శాతం రాయితీ పై కిసాన్ డ్రోన్‌ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి, పొలంలో డ్రోన్ ను ఆపరేట్ చేశారు. గ్రామాల్లోని యువతకు ఉపాధి కల్పన మరియు వ్యవసాయ రంగంలో సాంకేతికతకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లోని యువతకు వ్యవసాయ యాంత్రికరణ పై శిక్షణ అందించి, రూ. 9 లక్షల 80 వేల రూపాయల విలువ చేసే "డ్రోగో డ్రోన్" ను, కేవలం రూ. 2 లక్షలకే అందచేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, హనుమంత రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సర్పంచులు కడియం శేషగిరి, కర్నాటి రామసుబ్బారెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ నాయక్, శ్రీనివాస నాయక్, దప్పిలి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ రమణారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇంచార్జ్) కె. రాజశ్రీ, ఆరు మండలాల వ్యవసాయ అధికారులు విజయ భాస్కర్ రెడ్డి. మహబూబ్ భాష, అబ్దుల్ రఫీక్, షేక్ మొహమ్మద్, శివ గంగ ప్రసాద్, మెర్సీ, సిబ్బంది కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## 'హిట్ జోన్' ఇండోర్ క్రీడా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో క్రీడలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఔత్సాహిక క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నుండి శింగరకొండ రోడ్‌లోని హిట్ జోన్ ఇండోర్ క్రీడా కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. నెట్ క్రికెట్‌తో సహా, షటిల్, ఇతర ఇండోర్ గేమ్స్ కోసం



అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దిన ఈ హిట్ జోన్ సెంటర్‌ను అద్దంకి ప్రజలు, యువతీ యువకులు, క్రీడాకారులు వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో హిట్ జోన్ నిర్వాహకులు, స్థానిక కూటమి నాయకులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎస్‌వి కన్వెన్షన్ హాలు ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి





అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం, ఒంగోలు రోడ్, మధురానగర్ వద్ద నూతన ఎస్ వి కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజల్వన చేసి, కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి (సంజయ్, లహరి, లక్ష్మీనారాయణ, ప్రసాద్) శుభాకాంక్షలు తెలిపారు. అద్దంకిలో వివిధ కార్యక్రమాలకు ఎస్ వి కన్వెన్షన్ హాల్ వేదిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వెన్షన్ హాల్ యాజమాన్యం, సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా రుషి పంచమి వేడుకలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధనమండలి బ్రహ్మ విద్యాశ్రమంలో ఋషి పంచమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమం అధ్యక్షురాలు బూర్లె అరుణ కుమారి మాట్లాడుతూ మన వేద భూమిలో యజ్ఞ యాగాది కర్మకాండలు విధులుగా నిర్వహిస్తాం ఆ విధంగా మహాముని లోకములోని న్యాయపరంగా నడవడం కోసం దేవ గురు బృహస్పతి సప్తఋషులను ఏర్పాటు చేశారు. వశిష్ట,విశ్వామిత్ర,జమదగ్ని,భరద్వాజ,గౌతముడు ,అత్రి మహర్షి,కాస్యపు రుషులు తమ విధులను సక్రమంగా నిర్వహించారు. యజ్ఞం చేయడం ద్వారా వాతావరణంలోని ఏర్పడిన ధ్వని కాలుష్యము వాయు కాలుష్యము సమతుల్యమై శుభ్రపడుతుందని తెలియజేశారు ఏడుగురు సభ్యుల సప్తఋషులుగా భావించి వారిని గౌరవించి సప్తఋషుల విశేషాలను చెప్పి వారిని సత్కరించి వారిచే కర్పూర యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి అప్పారావు చుండూరు రామ్మోహన్రావు నోరి కోదండరాం,యలవర్తి రాంబాబు,భోజన పల్లి వరప్రసాద్,దుంప ప్రసాదరావు,పొన్నం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రుషులు తమ విధులను సక్రమంగా నిర్వహించారు. ఏడుగురు సభ్యులను సప్తఋషులుగా భావించి వారిని గౌరవించి సప్తఋషుల విశేషాలను చెప్పి వారిని సత్కరించి వారిచే కర్పూర యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంజనం హేమ శంకరరావు, పొన్నపల్లి సత్యనారాయణ, పడమట వెంకటేశ్వరరావు, బండి వెంకటరావు, పాపారావు,బొలిశెట్టి సునీల్ కుమార్, మాటూరు ఉమా శంకర్,సాధన మండలి కమిటీ సభ్యులైన మాటూరు గృహలక్ష్మి,కోట యశోదా దేవి, పులికొండ దేవసేన ఆండాల్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



## నూతన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని తూర్పు సత్రం దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన అనిత ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్‌ను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ మొదటి సంవత్సరం ఆన్‌లైన్ ప్రవేశాలకు గడువు




రేపల్లె, మేజర్‌న్యూస్: డిగ్రీ మొదటి సంవత్సరం ఆన్లైన్ ప్రవేశాలు సెప్టెంబర్ 1 వ తేది వరకు పొడిగించబడినాయి అని స్థానిక శ్రీ ఏ బి అర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. టి.సి. రవి చంద్రకుమార్ గురువారం తెలిపారు. కళాశాలలో సైన్స్ విభాగం లో బి.యస్సి (కెమిస్ట్రీ), బి.యస్సి (కంప్యూటర్ సైన్స్), బి.యస్సీ (ఫిజిక్స్), బి.యస్సి (జువాలజీ) కోర్సులు, ఆర్ట్స్ విభాగంలో బి.ఎ (హిస్టరి), బి.ఎ (ఎకనామిక్స్), బి.కామ్ (జనరల్), బి.కామ్ (కంప్యూటర్ అప్లికేషన్స్) కోర్సులు అందుబాటులో వున్నాయని తెలియజేసినారు. కాబట్టి ఇంటర్మిడియట్ పూర్తి చేసిన విద్యార్థులు సెప్టెంబర్ 1 వరకు ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియలో పేర్లు నమోదు చేసుకొనుటకు సర్టిఫికేట్స్ తీసుకొని ఆఫీసు వేళలలో కళాశాలను సంప్రదించగలరని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## నాగేశ్వర దేవస్థానం అభివృద్ధికి కృషి






టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరులోని ప్రసిద్ధి చెందిన నాగేశ్వర దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. శ్రీ నాగేశ్వర దేవస్థానం వద్ద గురువారం నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పురాతనమైన, ప్రసిద్ధి చెందిన నాగేశ్వర దేవస్థానం అభివృద్ధికి దేవాదాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేసి దేవాలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సీనియర్ పార్టీ నాయకుడు దివంగత పత్తిపాటి వెంకట సుబ్బారావు కుమారుడు పత్రిపాటి మధుసూదన్ రావు చైర్మన్‌గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. మిగతా కమిటీ సభ్యులు కూడా అభినందనలు తెలిపారు. అనంతరం దామచర్ల సత్యకు కమిటీ సభ్యులు శాలువా గప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, పార్టీ సీనియర్ నాయకులు బెదవాడ వెంకటేశ్వర్లు, ఏంసి డైరెక్టర్ తోకలు భారతి, నాయకులు మక్కిన కోటేశ్వరరావు, కామని వెంకట్రావు, దేవాలయ ఈవో నాగేశ్వరరావు, దేవస్థానం పూజారి భవాని శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కారంచేడులో గణనాథునికి పూజలు చేసిన ఎమ్మెల్యే మాలకొండయ్య

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు గ్రామంలో గంగమ్మ గుడి దగ్గర వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే మాలకొండయ్య సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆ గణనాథుడు చల్లగా చూడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, టిడిపి జనసేన బిజెపి నాయకులు, నిర్వహణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్‌లను ప్రారంభించిన చీరాల, బాపట్ల ఎమ్మెల్యేలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గం కొత్తపేట హైవే 216 మారుతీ షోరూం ప్రక్కన బీ.పి.సీ.యల్ పెట్రోల్ బంక్ ను చీరాల, బాపట్ల ఎమ్మెల్యేలు మద్దులూరి మాలకొండయ్య, వేగేసిన నరేంద్ర వర్మల కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే ఆ వ్యాపారంలో చక్కని ప్రతిఫలం అందుతుందని వారు చెప్పారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు, నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

## మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి జ్యోతి బస్




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రకాశం జిల్లా 11వ మహాసభ చీమకుర్తి పట్టణంలో జరిగింది. మహాసభ జెండా ఆవిష్కరణను మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎస్ జ్యోతి బస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ మహాసభకు ఈ మహాసభ ప్రారంభో ఉపన్యాసం ఎస్ జ్యోతి బస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న మున్సిపల్ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చూపటం లేదు. జులై 12 నుండి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు పెంచాలని సంక్షేమ పథకాలు జీవోలు ఇవ్వాలని, ఉద్యోగాలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తే ఇంజనీరింగ్ కార్మికులకు కొంతమేర వేతనాలు పెంచి పారిశుధ్య కార్మికుల ఒక్క సమస్య కాద జీవోలు ఇవ్వకుండా సమ్మె కాలం వేతనం జీవోలు ఎంతనే ఇవ్వాలని కార్మికవర్గను చేసి మరో పోరాటానికి సిద్ధం కావాలని మహాసభలో ఆయన పిలుపునిచ్చారు. యూనియన్ గౌరవాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో విద్యుత్ పోరాటంలో అమరులైన కార్మికులకు జోహార్లు అర్పిస్తూ మహా సభ ప్రతిజ్ఞ దినం పాటించింది. అన్ని తరగతులు కార్మికులకు కనీస వేతనాల అమలు చేయకుండా కార్మిక వర్గంపై ప్రజలపై ఓటమి ప్రభుత్వం అధిక భారాలను మోపుతుందని మున్సిపల్ కార్మికులకు సూపర్ సెక్స్ పథకాల అమలు చేయాలని గ్యాస్ సిలిండర్లో గాని తల్లికి వందనం కానీ ఏ ఒక్క కార్మికునికి అమలు కాలేదు. అధికారులకు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక మాట మారుస్తున్నారని కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఆయన అన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి. కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయకుండా కార్మికులపై పని ఒత్తిడి పెంచుతున్నారని జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో కార్మికుల సంఖ్యలు పెంచాలని కార్మికులకు సేఫ్టీ మెటీరియల్, పనిముట్లు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ సమస్య పరిష్కారం చేయాలని, మున్సిపల్ కార్మికులను యాక్సిస్ బ్యాంక్ అకౌంట్లో ఓపెన్ చేయాలని మున్సిపల్ కార్మికులను ఒత్తిడి చేస్తున్నారని చీమకుర్తి పొదిలి బ్యాంకులేని చోట కార్మికుల జీతాలు ఎలా తీసుకుంటారని మహిళా కార్మికులు ఏలిమద్ర వాళ్లు ఈసమస్యల పరిష్కారానికి జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.సామ్రాజ్యం, జిల్లా నాయకులు టి విజయమ్మ, జి నరసింహా, పి.పద్మ, ఇట్ల నాగయ్య, బి కోటేశ్వరరావు, సిహెచ్ ప్రసాద్, యూనియన్ జిల్లా అధ్యక్షులు కే సుబ్బరాయుడు, హరికృష్ణ, కేశవ, మురళి జిల్లా నలుమూల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

# రూ.28,116 పలికిన అమ్మవారిశాల గణపతి లడ్డు

## లడ్డును దక్కించుకున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ



పొదిలి, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా పొదిలి ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తొలి రోజు పూజ కార్యక్రమాల అనంతరం బుధవారం రాత్రి లడ్డు వేలం పాట ఘనంగా నిర్వహించారు. ఈ వేలం పాటలో వాసవి అమ్మవారి, గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు అందుకున్న గణేష్ లడ్డును ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఓబులశెట్టి రాధాకృష్ణ, మోహన సుందరి దంపతులు రూ.28,116కి దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం స్వామి వారి లడ్డును పొదిలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు (జిసి), జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు గునుపూడి భాస్కర్ చేతుల మీదుగా లడ్డూను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రాధాకృష్ణ కుటుంబానికి లడ్డు దక్కించుకున్నందుకు అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ వాసవి అమ్మవారు, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు మెండుగా ఉండడంతో వేలంలో తమ కుటుం బానికి లడ్డు దక్కిందన్నారు. వాసవి అమ్మవారు, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు తమ కుటుంబానికి ఎళ్ళవేళలా ఉండాలని వారిని కోరుకున్నట్లు తెలిపారు. చివరగా లాటరీ ద్వారా ఎంపికైన వారికి చీరలు, ఇతరత్రా వస్తువులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో శివాలయం ప్రతిపాది ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, పొదిలి ఏఎంసి డైరెక్టర్ సోమిశెట్టి శ్రీదేవి, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పత్తి దిగుమతులపై సుంకం రద్దుకు వ్యతిరేకంగా పోరాడండి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పత్తి దిగుమతులపై దిగుమతి సుంకం కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది, పత్తి పంట దిగుమతులపై దిగుమతి సుంకం రద్దు చేయడం అంటే పత్తి రైతుల ప్రయోజనాలపై గొడ్డలి వేటు వంటిదని ఎస్కేయం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తి దిగుమతులపై రద్దు చేసిన దిగుమతి సుంకాలు పునరుద్ధరించాలని, పత్తి పంట క్వింటాలకు 10,075 రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలు పట్టణంలోని కామ్రేడ్ మాదాల నారాయణస్వామి స్మారక భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన చుండూరి రంగారావు మాట్లాడుతూ పత్తి పంట దిగుమతులపై సుంకాలు రద్దును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రైతు సంఘాల సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు మార్కాపురం డివిజన్, దర్శి నియోజకవర్గంలో తాళ్లూరు, ముండ్లమూరు మండలాల్లోనూ ఆగస్టు 30, 31వ తేదీల్లో ప్రచారం చేయాలని సెప్టెంబర్ 1వతేదీ మార్కాపురం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేయాలని, ఒంగోలు కలెక్టరేట్ ముందు సెప్టెంబర్ 2వ తేదీ ధర్నా చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం నిర్ణయించిందని తెలియజేశారు. ఈ సంయుక్త కిసాన్ మోర్చా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎల్బీజీ భవన్ జిల్లా అధ్యక్షులు దుద్దూరి జయంతి బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.వీరారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలిత కుమారి, అఖిల భారత రైతు -కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. హనుమంతరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఆర్.మోహన్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య, అఖిలభారత రైతు-కూలీ సంఘం జిల్లా నాయకులు ఎన్.హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పరిటాల కోటేశ్వరరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి




చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చే వరకు పంటకు రక్షణగా నిలిచే గోదాములను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలం కావూరువారిపాలెం పంచాయతీలో ప్రకృతి వ్యవసాయ రైతు క్షేత్ర న్యాచురల్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ గోదంను చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి ప్రారంభించారు. సరైన మార్కెట్ లేనప్పుడు రైతులు పండించిన కాయగూరలు, పంటలను నిలవ చేసుకొనుటకు రైతులకు ఈ గూడెం మేలు కరంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఉద్యానవన జిల్లా అధికారి కబీర్, అలేఖ్య, లేళ్ల వెంకటరమణరావు, ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారులు ఉన్నారు.

## కస్తూరిబాగాంధీ స్కూల్ టీచర్‌కు మూడు విజయాలు



ముండ్లమూరు,మేజర్‌న్యూస్: ప్రకాశంజిల్లా ముండ్లమూరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 14 ఏళ్లుగా తెలుగు సీఆర్టీగా పనిచేస్తున్న దీవి లక్ష్మీ చంద్రకళ ఇటీవల మూడు కీలక విజయాలు సాధించారు. తాజాగా విడుదలైన ఏపీ మెగా డీఎస్సీ 2025లో, ఆమె తెలుగు స్కూల్ అసిస్టెంట్గా ఎంపిక అయ్యారు. అలాగే, మూడవ జోన్‌కు చెందిన తెలుగు టిజిటి (ట్రైయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్) పోస్టుకు కూడా ఎంపిక అయ్యారు. అంతేకాకుండా, జూన్ 2025లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన యూజీసీ నెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హత పొందారు. పీహెచ్డీ అభ్యసించేందుకు అర్హతను కూడా పొందారు. ఈవిజయాల వెనుక తన భర్త డాక్టర్ దారా విద్యాసాగర్‌బాబు ప్రోత్సాహం, తల్లిదండ్రుల ఆశీర్వాదం ఎంతో ప్రధానమని లక్ష్మి చంద్రకళ చెప్పారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## గణపవరం, ఎండూరువారిపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'




మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులందరూ సాగు చేస్తున్న పైర్లను సాగుచేసిన పంటలను విధిగా ఈ-క్రాప్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సంగమేశ్వర్ రెడ్డి అన్నారు గురువారం గణపవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమంలో రైతులు అందరికీ వేసుకోవాలి. వాటికి వచ్చే తెగుళ్ళ నివారణ గురించి సూచనలు ఇచ్చారు దీంతోపాటు ప్రతి రైతు తమ పంటలను ఈ క్రాపు చేసుకోవడం వలన ప్రభుత్వం నుండి పలు పథకాల ద్వారా వచ్చే లబ్ధిని పొందవచ్చునని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపథకం వినియోగించుకోవాలని వాటికి సంబంధించిన ప్రీమియం ఐసి ఐసిఐ లామ్ బార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి ప్రీమియం చెల్లించాలని సంఘమేశ్వరుడు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ శాఖ సహాయకులు ఉంటారని వారి వద్దకు వెళ్లి ఈ-క్రాపు చేసుకుని ప్రభుత్వ రికార్డులలో రైతుల పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల్లో రైతులతో పాటు వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు జి.చిన్న మస్తాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయకచవితి వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్: వినాయకచవితి పర్వదిన వేడుకలను బుధవారం మండలంలోని ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలో 132 వినాయక స్వామి విగ్రహాల పోలీస్ అధికారులు అనుమతులు ఇచ్చారు. ఆయా ప్రాంతాల్లో నిర్వాహకులు చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ఉంచి పూజలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సిఐ టి.వెంకటేశ్వర్లు, డాక్టర్ సౌమ్య దంపతులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై వివేమన తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మెళకువలు పాటించి అధిక దిగుబడులు పొందాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని గవినివారి పాలెం గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో భూసార పరిరక్షణ మీద అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వ్యవసాయ అధికారి సుమతి మాట్లాడుతూ భూసార పరిరక్షణకు మొదటగా వచ్చే రొట్ట పైరును వేసుకున్నట్లయితే భూమిలో కర్బన శాతం పెరిగి భూమి జీవజాలం కూడా పెరగడానికి అవకాశం ఉంటుందన్నారు. దీనివలన భూమిలో ఆక్సిజన్ శాతం పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.నిర్మలాదేవి మాట్లాడుతూ రైతు సోదరులందరూ భూములను తక్కువ రసాయన ఎరువులతో సాగు చేసుకుని మంచి దిగుబడులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం జ్యోతి, మనీషా, ఏపీ సీఎం ఆఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిమజ్జన సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి: డిఎస్పీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కొత్తపట్నం బీచ్‌ను ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు తనిఖీ చేయడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా వినాయక నిమజ్జనానికి వచ్చే వాహనాలు రాకపోకలకు అంతరాయం లేకుండా నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్‌ఐ సుధాకర్‌కు తెలియజేశారు. బందోబస్తు విషయంలో లోపాలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే బొమ్మలను సముద్రంలో కలపడానికి గజ ఈతగాళ్లతో మాట్లాడడం జరిగింది. సాయంత్రం 6 తర్వాత వచ్చే వాహనాలను సముద్రంలోనికి వెళ్లకుండా నిరుపదల చేస్తామని ఆయన తెలియజేశారు. నిమజ్జనానికి వచ్చే ప్రజానికం సముద్రం లోపలికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ సిఐ మేడ శ్రీనివాసరావు, ఎస్సై సుధాకర్, మెరైన్ ఎస్‌ఐ సుబ్బారావు, పోలీస్ సిబ్బంది, మెరైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి:ఎస్‌ఐ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శ్రీ వినాయక చవితి పండుగ సందర్భంగా తాళ్లూరు మండలంలో అయ్యలపాలెం గ్రామం-2, బెల్లం కొండవారిపాలెం గ్రామం-3, బొద్ధి కూరపాడు గ్రామం-3, తూర్పు గంగవరం గ్రామం -11, కొర్రపాటి వారి పాలెం గ్రామం -2, కొత్తపాలెం గ్రామం -3, లక్కవరం గ్రామం -4, లింగాలపాడు గ్రామం-1, మాధవరం గ్రామం -3, మల్కాపురం గ్రామం-1, మన్నేపల్లి గ్రామం-1, రాజానగరం గ్రామం -2, రామభద్రపురం గ్రామం-2, రెడ్డి సాగర్ గ్రామం-1, తాళ్లూరు గ్రామం-3, సోమవరపాడు గ్రామం-1, తురకపాలెం గ్రామం-4, శివరాంపురం గ్రామం-3, వెలుగు వారి పాలెం గ్రామం -2, విఘ్నేశ్వర విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారని ఎస్‌ఐ మల్లికార్జున రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ ఉత్సవాల ఊరేగింపు సమయాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సదరు గణేష్ కమిటీ వారికి సూచనలు ఇవ్వడం జరిగినది ఎస్‌ఐ మల్లికార్జున రావు తెలిపారు.

## నిర్ణీత రేట్లకే ఎరువులు విక్రయించాలి: ఏంఆర్‌ఓ



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోగల ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్స్‌కు ఎఫ్‌సిఈఓ యాక్ట్ మీద అవగాహన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పి. వెంకట్రావు, ఏ.ఎస్.ఐ. సుబ్బారావు పాల్గొన్నారు. తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎరువుల షాపులు తనిఖీలు కోసం మండల స్థాయిలో ఎన్ఫోర్మెంట్ టీం ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీం నిత్యం ఎరువుల షాపులు తనిఖీ చేస్తుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ఎరువులు షాపుల యజమానులు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ కి భౌతికంగా నిల్వ ఉన్న స్టాక్ కి తేడాలు ఉండకూడదని తెలియజేశారు. ఎరువులను ఏం.ఆర్.పి. ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. తర్వాత మద్దిరాలపాడు, నాగులప్పలపాడులో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.





## జార్లపాలెంలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

**మొదటి పేజీ తరువాయి** పింఛన్ 3 వేలు నుంచి 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. పింఛన్లపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అర్హులైన దివ్యాంగులకు పింఛన్లను ప్రభుత్వం ఎక్కడా తొలగించ లేదని స్పష్టం చేశారు. 33 వేల కోట్లతో రాష్ట్రంలో 65 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా పింఛన్ల కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం లేదని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం పథకం, స్త్రీ శక్తి లాంటి పథకాలను విజయవంతంగా అమలు చేశామన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామని మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్సీ తో పోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీ చరణ్, ఎంపీడీవో సింగయ్య, విద్యుత్ నల్లూరి మస్తాన్ రావు, పంచాయితీరాజ్ డిఈ రమేష్‌బాబు, ఏఈ వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు అవసరమైన భూములను త్వరగా గుర్తించాలి

**అర్హులందరికి పెన్షన్లు అందేలా చూడాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పథకాలకు అవసరమైన భూములను త్వరగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశము భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ఇందులో పాల్గొన్నారు. పిఎం కుసుమ్ సోలార్ విద్యుత్ ప్లాంట్స్, ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు భూముల గుర్తింపు, యూరియా లభ్యత - అపోహల తొలగింపు, పెన్షన్ల వెరిఫికేషన్, అర్హులకు కొనసాగింపు, భూగర్భ నీటి మట్టం పెంపు, జిల్లా జువైనల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు, తదితర అంశాలపై సంబంధిత జిల్లాల వారీగా సిఎస్ సమీక్ష నిర్వహించారు. అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు. పెన్షన్ల వెరిఫికేషన్‌పై అప్పీల్ చేసిన వారికి కూడా సెప్టెంబర్ 1న పెన్షన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. పిఎం కుసుమ్ సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి భూముల గుర్తింపును వేగవంతం చేశామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. దొనకొండ మండలం బాధాపురం గ్రామంలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి 2149 ఎకరాల భూములను ఇప్పటికే గుర్తించామన్నారు. జిల్లాలో సాగుకు అవసరమైన స్థాయిలో యూరియా అందుబాటులో ఉన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అక్రమంగా నిలువ ఉంచినా, అధిక ధరలకు విక్రయించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భూగర్భ నీటిమట్టం పెంచేలా డ్వామా, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో నీటి సంరక్షణ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి, డి.ఆర్.డి.ఏ. పి.డి నారాయణ, ఐ.సీ.డీ.ఎస్ పిడి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తప్పులు చేసిన వాళ్ళను వదలం

**మొదటి పేజీ తరువాయి** నిరుద్యోగ యువతను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫించన్లు పంపిణీలో ఏపి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ ఏడాది అనుకున్న దానికంటే వర్షాలు ఎక్కువ పడ్డాయని, వర్షపు నీరు ఒడిచి పట్టాలని సూచించారు. అదే విధంగా పారదర్శకంగా బార్లు లైసెన్సులు కేటాయింపులు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్డీయే కూటమి పాలనలో తప్పులు చేసిన వారికి శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. అవినీతి, పాపాలు చేసిన వారికి ఎప్పటికైనా చట్టం ముందు దోషులుగా నిలబడక తప్పదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## విద్యుత్ అమరవీరులకు ఘన నివాళి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విద్యుత్ అమరుల 25వ దినోత్సవం సందర్భంగా గురువారం సంతనూతలపాడులో గల సుందరయ్య భవన్‌లో అమర వీరుల చిత్రపటాలకు సిపిఎం మండల కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలు రాష్ట్రంలో 2000 సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రజలపై విద్యుత్ భారాలకు, విద్యుత్ సంస్థలను ముక్కలు చేయడానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాలు, ప్రజలు పెద్ద ఎత్తున గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆందోళనలు నిర్వహించారన్నారు. ఇప్పటి ప్రభుత్వాలు విద్యుత్ రంగాన్ని మొత్తాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టడానికి స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని మరోవైపు ట్రూ ఆఫ్, సర్దుబాటు చార్జీలు పేరుతో ప్రజల మీద భారాలు వేస్తూ నడ్డి వేస్తున్నాయని విమర్శించారు. విద్యుత్ అమరుల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లుబిగించడానికి, విద్యుత్ కార్పొరేటీకరణకు, భారాలకు వ్యతిరేకంగా మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు నాయకులు కరిచేటి హనుమంతరావు, అన్నం.వెంకట సుబ్బారావు, టి.ప్రభుదాసు, బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్ర కూటమి లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి** చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బిల్ క్రింటన్ పౌండేషన్, టాటా పౌండేషన్ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ ఆరోగ్యం చేసి ప్రతి పౌరునికి అవసరమైన వైద్య సేవలను అందించి వైద్య ఖర్చు తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. గడచిన ఏడాది కాలంలో కొండపి నియోజకవర్గంలో 732మంది లబ్దిదారులకు 6 కోట్ల 31 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. అనర్హుల పించన్లు తొలగించమని అన్నీ వర్గాల ప్రజల నుండి విజ్ఞప్తులు అందడంతో పరిశీలన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అర్హులైన ఏ ఒక్కరి పింఛన్ తొలగించడం జరగదని మంత్రి స్పష్టం చేసారు. రైతులకు సకాలంలో సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నామని అలాగే, బర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందన్నారు. పొగాకు రైతులకు అదనపు రుసుం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా ఉందని మంత్రి తెలిపారు.







# సహకార పరపతి సంఘం ద్వారానే రైతులు అభివృద్ధి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు సొసైటీ చైర్మన్‌గా పుల్లలచెరువు మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన పాతకోటి రామిరెడ్డి, సభ్యులుగా నారు వెంకట రామిరెడ్డి, పసుపులేటి పెద్ద కొండలుతో కలిసి గురువారం ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు హాజరయ్యారు. వందలాది మందితో చాపలమడుగులో పూల వర్షంలో భారీ ర్యాలీగా సభ ప్రాంగణానికి చేరుకుని ఎరిక్షన్ బాబు చేరుకుని ఛైర్మన్, సభ్యులు చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నియోజకవర్గంలోని కూట మి నాయకులందరూ చైర్మన్ పాతకోటి రామిరెడ్డిని, సభ్యులను పూలమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లా డుతూ పుల్లలచెరువు సొసైటీ మరింత అభివృద్ధి చెం దాలని ఆశీర్వదించారు. ఎరిక్షన్ బాబు నాయకత్వ ంలో పాతకోటి రామిరెడ్డి ఆధ్వర్యంలో పుల్లలచెరువు సొసైటీకి అన్ని విధాలా సహాయ సహ కారాలు అందిస్తానని అన్నారు. రామిరెడ్డి మాట్లాడు తూ నాకు రాజకీయ వనమాలు నేర్పించిన గురువు గూడూరి ఎరీక్షన్ బాబు సమక్షంలో సొసైటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయడం చాలా ఆనందంగా ఉందని సొసైటీని అన్ని విధాల అభివృద్ధి పరుస్తూ రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ సొసైటీని ప్రక్షాళన కమిటీ సభ్యుల సహకారంతో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ నియోజకవర్గ 96 పంచాయితీ లో దాదాపు 176 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో గుంతలు లేని రోడ్లు వేసిన నాయకుడు గూడూరి ఎరీక్షన్ బాబు అని మార్కెట్ కమిటి ఛైర్మెన్ చేకూరి సుబ్బారావు అన్నారు. ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చంద్రబాబు నాయుడు అనేక జిల్లా, నియోజకవర్గ, మండలలో నామినేటెడ్ పదవులు భర్తీలో భాగంగ ముటుకుల,పుల్లలచెరువు సొసైటీ పరపతి సంఘం ఛైర్మెన్ లుగా యువకులకు ఇవ్వ డం చాలా మంచి విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ వరసిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి మండల పరిషత్ పాఠశాల పరిధి నందు గల పోతురాజు శిల వద్ద బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా రాత్రి 8 గంటలకు శ్రీ వరసిద్ధి వినాయక మందిరం వద్ద స్వామివారికి పొన్నూరు రామలింగేశ్వర శర్మ అర్చకులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందిర నిర్మాణ దాత తిరుమల శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు వారి కుమారుడు క్రాంతి కుమార్ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పూజానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మడి సుశీల, తిరుమల చిన్న శ్రీను, బొజ్జ రమణమ్మ, తిరుమల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం, అమృతలూరు గ్రామానికి చెందిన గరికపాటి నాగేశ్వరరావు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు.వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్(ఎల్ ఓ సి)చికిత్స కోసం పైన బిల్లును వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం లో రూ.2,00,000 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని గరికపాటి నాగేశ్వరరావు గారి కుటుంబ సభ్యులకు ఎల్ వో సి రూపం లో మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు గురువారం అందించారు.

## పశువైద్య కేంద్రంలో అందుబాటులో గడ్డి విత్తనాలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పాడి రైతులకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తోంది. అందులో భాగంగా పశుగ్రాసం కొరత లేకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పుల్లల చెరువు పశు వైద్యాధికారి డాక్టర్ మీరావలి తెలిపారు. సాధారణంగా వేసవిలో గడ్డి కొరత ఉంటుంది. గొర్రెల పెంపకందారులు, పాడిరైతులకు వర్షాకాలంలో పెద్దగా ఆ సమస్య ఉండదు.వర్షాభావ పరిస్థితులున్న ప్రాంతాల్లో కొంచెం ఇబ్బందులు ఎదురవుతాయి. ఈ సమస్యను అధిగమించేందుకు అధికారుల పాడి రైతులను అప్రమత్తం చేస్తున్నారు.ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి విత్తనాలను ప్రభుత్వం రాయితీపై రైతులకు విత్తనాలు అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం పాడి రైతులకు పశుగ్రాసం విత్తనాలు రాయితీపై అందిస్తున్నది. వేసవిలో ఇబ్బందులు తలెత్తుకుండ ఉండేందుకు ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నది. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి. పండించిన గడ్డిని అధికారుల సూచనల మేరకు నిల్వ చేసుకోవాలని పశువైద్యాధికారి మీరావలి రైతులకు సూచించారు.

## విద్యా పరిరక్షణ సైకిల్‌యాత్ర ప్రారంభం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర మొదటి రోజు గిద్దలూరులో ప్రారంభం అయింది. ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఓ పరమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదు. గత రెండు దఫాలుగా విద్యార్థి సంఘాలతో చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సంక్షేమ హాస్టల్స్‌కు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు 3000 పెంచాలి వార్డెన్, సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలి, సొంతభవనాలు ఏర్పాటు చేయాని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీకే రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలనీ, ప్రకాశం జిల్లాకు కేటాయించిన యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటి, మార్కాపురం మెడికల్ కాలేజీ, దర్శి డిగ్రీ కాలేజీల నిర్మాణం చేపట్టాలనీ, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలి కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలనీ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలనీ, మధ్యాహ్న భోజన పథకానికి మెసేజ్ చార్జీలు పెంచాలనీ, మార్కాపురం గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని, ఒంగోలులో ప్రభుత్వ డిగ్రీ ఇంజ నీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమా ండ్ చేశారు. యాత్రలో బృందం నాయకులు వినోద్, బి. వీరాస్వామి, పాండురంగారావు, ఆనంద్, అరుణ్, అశోక్, నాయకులు కె.విజ య్, తేజ, అరోనూ, అశోక్, అమర్ పాల్గొన్నారు.

## శ్రీశైల గాయత్రి పీఠం పీఠాధిపతులుగా 'చల్లా రామారావు'



వేటపాలెం, మేజర్‌న్యూస్: శ్రీశైల గాయత్రీ పీఠం పీఠాధిప తులుగా వేటపాలెం మండలం రావూరిపేటకు చెందిన జ్యోతిర్విద్వాన్, దేవాంగ పురోహిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, దేవాంగ పురాణం గ్రంధకర్త, విశ్రాంత ఉపాధ్యాయులు చల్లా రామారావు ఎంపికయ్యారు. దేవాంగ కుల ద్వితీయ గురు పీఠం శ్రీశైలం గాయత్రి పీఠం అని, పీఠం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 26న చీరాల పూర్తి చేసినట్లు పీఠం ప్రధాన కార్యదర్శి అంబాబత్తుల అండకొండ రాముడు గురువారం పత్రికాముఖంగా వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీశైలం పీఠం సభ్యులు చల్లా లక్ష్మణరావు, పన్నెం బాలశంకరరావు, సజ్జా విశ్వనాధ్, సజ్జా వీరరఘువులు తదితరులు అభినందించారు.

## పాఠశాలలు సందర్శించిన డైట్ అధికారి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదేవిధంగా స్థానిక మెయిన్ ప్రాథమిక పాఠశాల, ఎస్టీ ప్రాథమిక పాఠశాలను డైట్ అధ్యాపకులు టి.వి.రామచంద్రరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో డైట్ లెక్చరర్ రామచంద్ర రావు ఎంఇఓ కొండారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల హాజరుపట్టీ, రోలు, సిలబస్ పూర్తి,అసెస్ మెంట్ పుస్తకాలు, వర్కుపుస్తకాలు నిర్వాహణ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల విద్యానైపుణ్యం అభ్యసనస్థాయి ఎఫ్ ఏ 1 పరీక్షల ఫలితాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో డైట్ లెక్చరర్ టి.వి.రామ చంద్ర రావు, ఎంఇఓ కొండారెడ్డి, ప్రధానోపాధ్యా యులు షేక్ ఖాదరున్నీసా బేగం, తోట శ్రీనివా సులు, గోదాసు చెన్నకేశవులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు ప్రతి బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన మండలంలో సమావేశం నిర్వహించడంలో భాగంగా బుధవారం వినాయక చవితి సెలవు కావడంతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో మండలంలో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న పనుల పనితీరు గురించి చర్చించడం జరిగింది. క్లాప్ మిత్రాల శాలరీలు, పారుశుద్ధ్యము, గ్రామాల్లో తాగునీరు ఉపాధి హామీ పనితీరు తదితర విషయాలపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోటలకు ప్రభుత్వ అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని రైతులకు తెలియజేసి వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ బ్రహ్మయ్య, వెలుగు ఏపిఎం జీవరత్నం, వెలుగు సీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎరువులు పంపిణీ చేస్తున్న అధికారులు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: రైతులు ఎరువుల కోసం ఆందోళన చందవలసిన అవసరం లేదని యూరియాతో కలిపి ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని అగ్రికల్చర్ ఏడి అద్దేపల్లి లక్ష్మి తెలియజేశారు. ఈ మేరకు గురువారం పల్లపట్ల గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. అంతేకాక పల్లపట్ల, ముత్తుపల్లి, గ్రామంలో రైతు సేవ కేంద్రాల ద్వారా వ్యవసాయ అధికారితో కలిసి రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ సాగుకు అమలు చేస్తున్న రాయితీ లను రైతులు సద్వినియోగ పరచుకోవాలని మరియు ఈ క్రాఫ్ బుకింగ్ నమోదు చేసుకోవాలన్నారు. రైతులు తమ పొలాలలో దశలవారీగా ఎరువులు పిచికారి చేయాలని మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో మరియు వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ కార్యాలయాల్లో రైతులందరికీ సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా యూరియా ఎన్ఫోర్స్మెంట్ టీం అయినా ఏడి లక్ష్మి, వ్యవసాయ అధికారి సిహెచ్. విజయ రాజు నిజాంపట్నంలోని జ్యోతి ఎరువుల షాపును సందర్శించి రికార్డులను పరిశీలించారు.


# డిఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనను పటిష్టంగా చేపట్టాలి

## శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో ప్రక్రియను పరిశీలించిన జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: డిఎస్సీ అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలనను పటిష్టంగా చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ సూచించారు. గురువారం ఉదయం ఒంగోలు రూరల్ మండల పరిధిలోని చెరువుకొమ్ము పాలెంలోగల శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలను సందర్శించి డిఎస్సి-2025కు సంబంధించి జరుగుచున్న సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, విద్యా శాఖాధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, విద్యా శాఖకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడలా గణనాథుని వేడుకలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో గల గ్రామాల్లో వీధి వీధికి వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ క్రమంలో మండల కేంద్రమైన త్రిపురాంతంలో 16వ వార్షికోత్సవ సందర్భంగా బ్రహ్మంగారి కాలనీలో కొబ్బరి కాయ లతో పార్వతీతనయుడు అయిన గణపతి మహారాజును నూతనంగా కొబ్బరికాయలతో విగ్రహాన్ని ఏర్పాటు చేసి వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం గారి కాలనీలోని భక్తులందరూ వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించి వచ్చిన భక్తులకు వడ పప్పుపానకం స్వామివారికి ప్రీతికరమైన లడ్లు, ఉండ్రాళ్ళు, కుడుములు వచ్చిన భక్తులకు కార్యక్రమం నిర్వాహకులు అందరికీ పంచిపెట్టారు

# అమరులస్ఫూర్తితో విద్యుత్ భారాలపై నిరసన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ ఉద్యమానికీ నేటికి 25సంవత్సరాలు పూర్తి అయింది. ఆ ఉద్యమంలో బషీరాబాగ్ సాక్షిగా వామపక్ష నాయకులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొట్టనపెట్టుకున్నారు మరోఎందరికో గాయాలు కావడానికి కారణమైనారన్నారు. అటువంటి అమరవీరుల స్ఫూర్తిగా ప్రతిజ్ఞ దినంగా పాటిస్తూ నేడు కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న విద్యుత్ బారాలుకు వ్యతిరేకంగా సిపిఎం ఆద్వర్యంలో గురువారం ఉప్పుగుండూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు జె. జయంతి బాబు మాట్లాడారు. అనంతరం విద్యుత్ ఉద్యమంలో అశువులు బాసిన అమరుల ఆశయాలను కొనసాగి స్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం మండలకార్యదర్శి టి. శ్రీకాంత్, కాకాని హరిప్రసాదు, రావెళ్ళ వెంకట్రావు, దాసరి ఆంజనేయులు, జి బసవపున్నయ్య, కాకాని సుబ్బారావు, గాదె నాగేశ్వరావు, వెంకటసుబ్బయ్య, అంకమ్మ, ఎన్. రామారావు, ఎలీషా, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ను కలసిన యోగయ్య యాదవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌ను ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి కొద్ది సమయం మాట్లాడారు. ఒంగోలులో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా పార్టీ పరిస్థితిపై ఆరా తీశారు. కార్యాలయ ఇన్‌చార్జ్ యు.శ్రీనివాసరావు, కార్యాలయ సెక్రటరీ పవన్, సీనియర్ నాయకులు ముప్వల సుబ్బయ్యలను కూడా ఈ సందర్భంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. యోగయ్య వెంట పార్టీ నాయకులు ఉన్నారు.


## సిపిఐ నారాయణపై తీవ్ర విమర్శలు

### జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ తన కార్యాలయంలో మీడియా ముఖ్యంగా మాట్లాడారు. ఒంగోలు పట్టణంలో సిపిఐ పార్టీకి చెందిన కార్యక్రమంలో సిపిఐ నారాయణ జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ని ఉద్దేశపూర్వకంగా వ్యక్తిగత దూషణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించినారు. రాజకీయాల్లో రాజకీయపరమైన విమర్శలను ఎవరైనా స్వాగతిస్తారు కానీ వ్యక్తిగత దూషణలు చేస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కేవలం తన ఉనికి చాటుకోవడానికి సిపిఐ నారాయణ పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేసినారు. సిపిఐ నారాయణ భేషరతుగా పవన్ కళ్యాణ్ ని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ నారాయణ ని రాష్ట్రంలో తిరగనియ్యబోమణి హెచ్చరిం చారు. మా నాయకుడు పవన్ కళ్యాణ్ మంచితనాన్ని చేతకానితనంగా భావించి వ్యక్తిగత దూషణలు చేస్తే చూస్తూ ఊరుకోమని జనసైనికులు ప్రతిఘటిస్తే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో తెలియజేస్తామని తీవ్రంగా మండిపడ్డారు. సిపిఐ నారాయణ తక్షణమే మా నాయకుడు పవన్ కళ్యాణ్‌కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# ముప్పాళ్ళపాడు సొసైటీ ప్రెసిడెంట్‌గా కుందూరు నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ముప్పళ్లపాడు (పీఏసీఎస్) సింగిల్ విండో ప్రెసిడెంట్‌గా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కుందూరు నారాయణరెడ్డి డైరెక్టర్లుగా కూరాకు బాలనారాయణ, వేసిపోగు రాజేష్‌లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కనిగిరి ఏఎంసి చైర్మన్ రామా శ్రీనివాస్ మాట్లాడుతూ నట సార్వభౌముడు కళామతల్లికి ముద్దుబిడ్డ పేదల పాలిట పెన్నిధి అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నాటి నుంచి నేటి వరకు పార్టీకి ఎనలేని కృషి చేసిన కుందూరు నారాయణరెడ్డిని గుర్తించి సొసైటీ చైర్మన్‌గా ఎన్నిక చేయడం మన తెలుగుదేశంపార్టీ గొప్పతనం అని చెప్పు కోవచ్చు కుందూరు నారాయణరెడ్డి మండల పార్టీ అధ్యక్షులుగాను జిల్లా తెలుగు రైతు గాను పార్టీలో మరెన్నో సేవలందించి ఉన్నారు. అలాగే మండల ప్రజలకు రైతులకు సొసైటీ ద్వారా సేవలందించాలని తెలియజేశారు మండలంలో అందరినీ కలుపుకొని అందరికీ ఉపయోగపడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సొసైటీల ద్వారా వారికి మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. సొసైటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి తండ్రి ముక్కు నరసారెడ్డి, మండల అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డిమండల ప్రధాన కార్యదర్శి మురారి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల వెంకటసుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పెంచికల రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్లు గాయం కృష్ణారెడ్డి, కూడలి రోశయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు చావలి వెంకటేశ్వర్లు, మండల యూనిట్ కన్వీనర్ దేవి రెడ్డి రాజారామిరెడ్డి, కోటపాటి శేషయ్య, టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగ సాయియాదవ్, పెన్నా గురవయ్య, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ బలసాని కోటయ్య, తాతపూడి బుజ్జి మాసె పోగు ఎర్రయ్య దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, శ్యామల పుల్లారెడ్డి, సుమిత్ర తిరుపతి రెడ్డి, వెలనాటి ప్రభుదాస్, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణాదశరథ, గాయం సుబ్బయ్య, దొడ్డ రాజబాబు, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓంకారక్షేత్రంలో గణపయ్యకు పూజలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: గణపతి నవరాత్రుల సందర్భంగా వేటపాలెం మండలం కొత్తపేట ఓంకారక్షేత్రం దేవాలయములో బోయిన శ్రీనివాసరావు దంపతులచే జరిగిన పూజాకార్యక్రం నిర్వహించారు. ముందుగా గణేశునికి విశేష పూజలు జరిపారు. ఈ పూజా కార్యక్రమాన్ని ఓంకారక్షేత్ర ఆలయ ప్రెసిడెంట్ తొగురు సత్యనారాయణ, సెక్రటరీ శర్మ, ట్రెజరర్ లక్ష్మి రమణ, కమిటీ సభ్యులు కౌతా కృష్ణ, తిరుమల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, నర్ల శ్రీనివాసరావు, ఫణి పాల్గొని పర్యవేక్షంచారు.

## ఆశాలత మెమోరియల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన దామచర్ల సత్య



టంగుటూరు, మేజర్ న్యూస్: టంగుటూరులోని కొండేపి రోడ్డులో నూతనంగా ప్రారంభించబడిన కురుగుట్ల ఆశాలత మెమోరియల్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాలను ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సీఈవో కురుగుంట్ల సెల్వం రాజు మాట్లాడుతూ నిపుణులైన వైద్యులు చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు ఆధునిక పరికరాల ను వైద్యశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, గ్రామ పెద్దలు పోతుల నరసింహారావు, పలువురు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మిగణపతి దేవస్థానంలో గణేష్ పూజలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని మండలలోని అయ్యాలూరి వారిపల్లె గ్రామంలో శ్రీలక్ష్మీగణపతి దేవస్థానం ఆవరణలో గణేష్ చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేసిన మండపం నందు విఘ్నేశ్వరుని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యాలూరివారిపల్లె పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి, పలువురు ప్రముఖులు గ్రామస్థులు పాల్గొని ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, మాజీజడ్పీటిసి ముత్యాల వెంకటసుబ్బారెడ్డి, పాలగుళ్ల మోహనరెడ్డి, జి.రమణారెడ్డి, జి.మోహనరెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు, ప్రముఖులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి



కొండేపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైనటువంటి కొండేపిలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. స్థానిక ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ నుండి కామేపల్లి సెంటర్ వరకు ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు పనులపై వెళ్లేవారు సకాలంలో గమ్యం చేరుకోవాలనే ఆలోచనతో తమ వాహనాలపై వేగంగా వెళుతూ ప్రమాదాలకు గురైన సందర్భాలు లేకపోలేదు. గత ప్రభుత్వానికి ముందు ఉన్నటువంటి టిడిపి ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చొరవతో ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ నుండి జెండా చెట్టు వరకు ప్రభుత్వ హైస్కూల్ ప్రహరీ గోడ ప్రక్కన ఉన్నటువంటి ఆక్రమణదారులను తొలగించి ట్రాఫిక్ సమస్యకు కొంతవరకు పరిష్కారం చూపడం జరిగింది. తర్వాత అధికారంలోకి వైసిపి రావడంతో లోకల్ నాయకులు సహకారంతో అప్పటి పంచాయతీ సెక్రెటరీ షాపు నిర్వాహకుల దగ్గర పదివేల రూపాయలు తీసుకొని మరల అక్కడ షాపులు పెట్టడానికి అనుమతులు ఇచ్చారని మండల ప్రజలు అంటున్నారు. ఆ ప్రాంతంలో యధావిధిగా మరల షాపులు వెలిశాయి. షాపుల వద్దకు వచ్చినటువంటి ప్రజలు తమ వాహనాలను రోడ్లకు అడ్డదిడ్డంగా పెట్టి ట్రాఫిక్ సమస్యకు కారకులు అవుతున్నారు. అదేమని అడిగిన వారిపై గొడవలకు దిగుతూ ఆ గొడవలు కాస్త కొట్లాట వరకు వస్తున్న సందర్భాలు లేకపోలేదు ఆదివారం అయితే ఇక చెప్పనవసరం లేదు అది అనుభవించిన వారికే తెలుస్తుంది ఏది ఏమైనా రాష్ట్ర మంత్రి చొరవతో ఆక్రమణదారులను తొలగించి మరల కొండేపికి పూర్వవైభవం తీసుకొని రావడంతో పాటు పట్టణ శోభ కల్పించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



## కదిరి బాబురావు విద్యాసంస్థల్లో చవితి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు విద్యా సంస్థల్లో బుధవారం వినాయకచవితి పండుగను పురస్కరించుకుని మహా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కళా మండపం పచ్చని తోరణాలు వివిధ రకాల పూలు, అరటిబోదెలతో అలంకరణ చేసి మండపం నందు బొజ్జగణపయ్యను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండ్లు నైవేద్యాలు సమర్పించి కర్పూరహార తులు ఇచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వినాయక విగ్రహ నిమజ్జనం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం రజక పేటలో వినాయక చవితి వేడుకలు భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వినాయకుడి నిమజ్జన కార్యక్రమం గురువారం గ్రామ పెద్దలు మరియు విగ్రహ నిర్వాహకులు మధ్య అంగరంగ వైభవంగా గ్రామంలో తప్పెట్ల మేళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

# ఈ-క్రాప్ వేగవంతం చేయాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ క్రాప్ నమోదు వేగవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ అన్నారు. మండలంలోని చాకిరాల,యన్ గొల్లపల్లి గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్, మండల ఉద్యాన శాఖ అధికారి పి.విష్ణుప్రియ ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఈ-పంట నమోదును క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. ఈ పంటలో ముఖ్యంగా మండల వ్యవసాయ అధికారి లాగిన్ నుండి గ్రామ వ్యవసాయ సహాయకులకు పంపబడిన ప్రతి ఒక్క సర్వే నెంబర్ సు(ల్యాండ్ పార్సిల్) ఈ పంట యాప్ నందు సెప్టెంబర్ 15 లోపు నమోదు చేయాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది గ్రామాల్లో పంటలు సాగు చేసిన భూములు, పంటల సాగు చేయని భూములు, బీడు భూములు వివరాలు ఈ పంట నమోదులోకి తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. ఈ పంట నమోదులో ఉన్న రైతులకు మాత్రమే పంటల బీమా, పంట నష్టపరిహారం, పండించిన పంటను అమ్ముకునే అవకాశం ఉందని తెలిపారు. ఖరీఫ్ 2025లో సాగుచేసిన పంటలకు ఈనెల 30వ తేదీ వరకు మాత్రమే పంటల భీమా చెల్లించుకునే అవకాశం ఉన్నందున వెంటనే చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు కరీమున్నీసా, రైతులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడు మౌలాలికి ప్రశంసా పత్రం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడుపంచాయతీలోనిలింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మౌలాలిభారత ప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నుండి గౌరవ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆగస్టు 2 నుండి 15 వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రచారానికి స్వచ్ఛందంగా పాల్గొని, భారత జాతీయ జెండాను గౌరవంగా ఎగురవేయడానికి, ఐక్యతాస్ఫూర్తిని నింపడానికి, ప్రతి ఇంటిలో తిరంగాను ఎగురవేయమని ప్రోత్సహించడం, నియమావళి ప్రకారం జాతీయజెండాను ఎగురవేయడంలో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడం, జాతీయ జెండాలను ఉచితముగా పంపిణీ చేసి హర్షధ్వరంగా కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినందుకు గుర్తింపుగా భారతప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖనుండి సర్టిఫికెట్ ఆఫ్ హానర్ అధికారిక ధృవీకరణ పత్రాన్ని పోర్టల్ ద్వారా అందుకున్నట్లు ఉపాధ్యాయుడు మౌలాలితెలిపారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయుడు మౌలాలి తెలిపారు.



## రజక సంఘం అన్నదానం

పామూరు, మేజర్‌న్యూస్: గోపాలపురం గ్రామంలో వినాయక చవితి రెండో రోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ పుణ్యకార్యంలో ఆరెకొండ హరినాథ్ విరాళాలు అందించగా ఉదయం టిఫిన్‌ను దేవరాజు గట్టు మహేంద్ర, మధ్యాహ్నం భోజనాన్ని ఆరెకొండ హరినాథ్ ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు దేవరాజు గట్టు నారాయణ, మహేంద్ర, ఆరెకొండ శరత్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. వందలాది మంది భక్తులు పాల్గొని ఆలయ ప్రాంగణం భక్తి తరంగాలతో మార్మోగగా రజక సంఘం యువత సహకారంతో అన్నదాన కార్యక్రమం ఘనంగా సాగింది. గ్రామస్తులు, బంధుమిత్రులు, పరిసరాల నుంచి వచ్చిన భక్తులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుడి కృపను సంతరించుకున్నారు. అన్నదానం చేసిన దాతలను గ్రామ పెద్దలు అభినందించారు. వినాయక చవితి ఉత్సవాలు ఇలాగే కొనసాగాలని భక్తులు ఆకాంక్షించారు.

## అమరావతి గ్రౌండ్స్‌లో వినాయకచవితి పూజలు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వేడుకగా కొనసాగుతున్నాయి. మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలుగు మహిళలు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ విఘ్నాలు తొలగి సుభిక్షం, సంతోషంతో ఉండాలని పూజలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో కనిగిరి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండవ రోజు ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి విజయమార్గం చూపించే విఘ్నేశ్వరుడు ప్రతి ఇంటికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం ప్రసాదించాలని, సమాజంలోని ప్రతి వర్గం ఐకమత్యం, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్, షరీఫ్, గుడిపాటి ఖాదర్, నజీముద్దీన్, జానీ, మహిళలు, ముస్లిం మైనారిటీ నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

## వినాయకచవితి పూజలో కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగ సందర్భంగా కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు ఆయన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి వినాయక చవితి పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గణనాధునిని దర్శించుకొని విఘ్నాలు తొలగి ప్రజలందరూ పాడి పంటలతో, సుఖ శాంతులతో, ఆరోగ్యంగా ఉండాలని పూజలు చేశారు.



## దేగరమూడిలో అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన

మార్టూరు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ వ్యతిరేక సుప్రీం కోర్టు తీర్పు వ్యతిరేక ఎస్సీ వర్గీకరణను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాల నాయకుడు పులిపాటి సుబ్బారావు అన్నారు. గురువారం మాల నాయకులు మాట్లాడుతూ 42 లక్షలు ఓట్లున్న మాలలను వాడుకొని వదిలేస్తున్న ప్రభుత్వాలకు రాజకీయ పార్టీలకు ఓటుతోనే తగిన బుద్ధి చెప్తామని వర్గీకరణ బిల్లు వెనక్కి తీసుకొక పోతే కూటమి ప్రభుత్వ పతనం ఖాయం చెప్పారు. అనంతరం చిన్న జాగర్లమూడిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ జంపని వీరయ్య చొదరి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పులిపాటి సుబ్బారావు, బోస్ బాబు రోశయ్య, దారా రామారావు, సామెలు, భరత్ కుమార్,జెట్టి ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాల సంఘాల ఆత్మీయ సమావేశం




మార్టూరు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ గురువారం మార్టూరు గ్రామంలో మాల సంఘాల జేఏసి అధ్యక్షులు మైలా నాగేశ్వరావు అధ్యక్షతన మాల సంఘాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు ముఖ్య అతిథిగా పాల్గొని క్రిమిలేయర్ రద్దు చేయాలని నినదిస్తూ ర్యాలీ చేపట్టారు. భారీగా మహిళలు, యువకులు నాయకులు పాల్గొని రాజ్యాంగ వ్యతిరేక సుప్రీం కోర్టు తీర్పు వ్యతిరేక ఎస్సీ వర్గీకరణ తీవ్రంగా వ్యతిరేకించారు. దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ 42 లక్షలు ఓట్లున్న మాలలను వాడుకొని వదిలేస్తున్న ప్రభుత్వాలకు రాజకీయ పార్టీలకు ఓటుతోనే తగిన బుద్ధి చెప్తాము అన్నారు. వర్గీకరణ బిల్లు వెనక్కి తీసుకొకపోతే కూటమి ప్రభుత్వ పతనం ఖాయం అన్నారు. ఇందులో మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వేంద్రపాటి శ్రీనివాసరావు, క్రాంతి,శ్రీదేవి పర్చూరు ఇంచార్జి గ్యారా స్వరాజ్, కూరాకుల ఇసాక్ బాబు, ఉలస గాంధీ, దోప్పలపూడి ఆశీర్వాదం, గొట్టిపాటి రవి, నూక తోటి జాను,గ్రామ సర్పంచ్ జంపని వీరయ్య, పులిపాటి సుబ్బారావు, బోస్ బాబు, రోశయ్య, భరత్ కుమార్ జట్టి ఖాజావలి ధారా రామారావు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## అంగవైకల్య శ్రీకాంత్‌కు ఉచిత ట్రై సైకిల్ పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దావ గూడూరు గ్రామానికి చెందిన బత్తిన శ్రీకాంత్ అంగవైకల్యం కారణంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి తన సొంత నిధులతో సిఫారసు మేరకు గురువారం కొండపిలో మాగుంట సుబ్బరామిరెడ్డి డిగ్రీ కళాశాలలో బత్తిన శ్రీకాంత్‌కు ఉచితంగా ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు దావగూడూరు గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు కంచర్ల రామకృష్ణ తెలిపారు. బత్తిన శ్రీకాంత్‌కు, వారి కుటుంబ సభ్యులు ఎంతో మానవత భావంతో సహా అందించిన మాగుంట శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు మా గుంట కుటుంబానికి తెలిపారు.





## హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు పనిచేయాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు క్షేత్రస్థాయిలో అందరు కలిసికట్టుగా పనిచేయాలని మార్టూరు ప్రాథమిక వైద్యశాల ఎఆర్టి కౌన్సిలర్ శనం శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిషా దిశ ఆధ్వర్యంలో మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటెన్సిఫైడ్ ఐఇసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రూత్ మెర్సి ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరికి హెచ్ఐవి ఎలా సంక్రమిస్తుంది ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఎటువంటి వైద్య సేవలు అందిస్తుంది.ఈ కార్యక్రమంలో మార్టూరు ఔట్రీచ్ వర్కర్ ఎం.సామ్రాజ్యం, పాఠశాల ఉపాధ్యాయులు కె.నోబుల్ కుమార్, యు.ఉమామహేశ్వరి, ఎస్‌వి రాజు, ఎస్కే కరిముల్లా డి.లలిత సిహెచ్ శ్రీనివాసరావు పిఈటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కోనేటిపురంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి జయంతి ఉత్సవాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం కోనేటి పురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి జయంతి షష్టిపూర్తి మహోత్స వాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరుగును న్నాయని అమ్మ బాలస్వామి తెలియజేశారు.గురువారం ఆమె మాట్లాడుతూ ఉదయం ఐదు గంటలకు ప్రభాత సేవ ఎనిమిది గంటలకు నాగదేవతకు అభిషేకము స్వామివారి శతనామ పూజలు జరు గనున్నాయన్నారు. చలమయ్య సిద్ధాంతి మాట్లాడుతూ మధ్యాహ్నం గం 12 లకు అన్న సమారాధన కలదని రాత్రి 7 గంటలకు కోనేటిపురం భజన భక్త సమాజం వారిచే భజన కార్యక్రమము జరుగుతుందని కార్యనిర్వాహకులు తెలియజేశారు.



## రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ విద్యార్థికి ఆర్థిక సాయం

పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన ఇంజనీరింగ్ విద్యార్థికి గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వేటపాలెంలోని సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరము చదువుతున్న కుంచాల ఓంకార్ అనే విద్యార్థికి బస్సు ఫీజు నిమిత్తము, ప్రతి సంవత్సరము లాగానే 15వేలు ఆర్థిక సహాయము అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ చేతుల మీదగా అందించటం జరిగింది. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు పంబి సదానంద రెడ్డి, కోట శ్రీనివాసరావు, కారుమూడి సుబ్బారెడ్డి, మున్నంగి వెంకటసుబ్బయ్య, పాటోలు వెంకటేశ్వర్లు, కాసా అశోక్ కుమార్, గడ్డిపాటి శ్రీనివాసరావు, ఓంకార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాడతాం



చీరాల, మేజర్‌న్యూస్: బషీర్ బాగ్ కాల్పుల్లో అశువులు బాసిన విద్యుత్ అమర వీరులు స్ఫూర్తితో నేడు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు వామపక్షాలు, ప్రజాసం ఘాలు పూనుకున్నాయని పలువురు నాయకులు అన్నారు. 2000 సంవత్సరం ఆగస్టు 28 న హైదరాబాద్ బషీరాబాద్ లో జరిగిన విద్యుత్ వ్యతిరేక ఉద్యమంపై చంద్రబాబు ప్రభుత్వం పోలీస్ కాల్పుల ధమనకాండలో విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి అనే ముగ్గురు కార్యకర్తలు అశువులు బాసి నేటికీ 25 సంవత్సరాలు పూర్తయిందని సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యుత్ అమరవీరుల సంస్మరణ ప్రతిజ్ఞ దినం కార్యక్రమం లో భాగంగా విద్యుత్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ గురువారం స్థానిక గడియస్తంభం సెంటర్లో వామపక్ష,ప్రజాసంఘాల నాయకులు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పేద ప్రజలను దోపిడికి గురి చేసే ప్రభుత్వ విధానాలను అందరు కలసి ఐక్యమంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్తు పంపిణీ, నిర్వహణ వ్యవస్థలను ప్రభుత్వం ప్రవేట్ సంస్థలకు అప్పగించడాన్ని తీవ్రంగా ఖం డించారు. కార్యక్రమంలో సిపిఎం నాయ కులు బాబురావు, ఎం.వసంతరావు, డి.నారపరెడ్డి, ఎల్.జయరాజు, ఐవి ప్రసా ద్, బి.సుబ్బారావు, ఇమ్మానుయేలు, సిపిఐ నాయ కులు బత్తుల సామేలు, పైడియ్య, ప్రజా సంఘాల నాయకులు మాచర్ల మోహన్ రావు, చుండూరి వాసు, బలహీన వర్గాల సమైక్య నాయకులు గోసాల ఆశీర్వాదం, తాటిబో యిన లక్ష్మీప్రసాద్, శీలం వెంకటేశ్వర్లు, ఎన్.మోహన్ కుమార్ ధర్మ పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్ సందర్శించిన డిఎస్పీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం స్థానిక పోలీసుస్టేషన్‌ను కనిగిరి డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్ సందర్శించి రికార్డులు వసతులు పరిశీలించారు. వార్షిక తనిఖీలో భాగంగా డియస్పీ రికార్డులను పోలీసుస్టేషన్ వసతులు పరిశీలించి కేసుల వివరాలు శాంతిభద్రతల పరిరక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డియస్పీ మాట్లాడుతూ మండలంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సమాజంలో డ్రగ్స్ వలన కలిగే నష్టాలు గురించి అవగాహన ప్రజలకు కల్పించి మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుని అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వాహనదారులకు హెల్మె ట్ వాడకం గురించి అవగాహన కల్పించాలని ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు ఫ్రెండ్లీపోలీస్ భావన కలిగించి కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినాయక ఉత్సవాలపై ప్రత్యేకదృష్టి పెట్టాలని సూచించిన అనంతరం పోలీసుస్టేషన్ ఆవరణలో డియస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్, పామూరు సిఐ భీమానాయక్, స్థానిక యస్ఐ యం.వెంకటేశ్వర నాయక్, సిబ్బంది ఉన్నారు.



## బాటసారి రాహుల్ సన్మానించిన రోటరీ క్లబ్ సభ్యులు

మార్టూరు, మేజర్‌న్యూస్: రాహుల్ చౌదరి అనే బాటసారిని రోటరీ క్లబ్ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ రాహుల్ చౌదరి అనే బాటసారి రాజస్థాన్‌లోని భరత్ పూర్ జిల్లా నుండి పాదయాత్రగా బయలుదేరి 12 జ్యోతిర్లింగాలు దర్శనం చేసుకోవాలి అనే నినాదంతో బయలుదేరి సుమారు 15 వేల కిలోమీటర్లు నడుచుకుంటూ మార్టూరు చేరుకున్నారు.ఆ బాటసారిని గమనించి రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారు మార్టూరులోని బాలాజీ అపార్ట్మెంట్ వద్దకు తీసుకువచ్చి ఘనంగా సన్మానించారు. తదనంతరం అతని దారి ఖర్చులకోసం రోటరీ యన్స్ 5000 రూపాయల అందజేశారు. ఈ కార్యక్రమం ఎంతో ధైర్యాన్ని నింపింది అని రాహుల్ సంతోషం వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, ఇంటూరి ఆంజనేయులు, కొర్రపాటి ఖాజారావు, పుచ్చకాయల సుబ్బరామయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

## తెలుగు భాషకు పురిటిగడ్డ: బాపట్ల

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: తెలుగు వారి అస్తిత్వానికి బాపట్ల పునాది వేసింది. తెలుగు భాషకు కూడ పట్టం కట్టింది బాపట్లే. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం కృషి చేయాలన్న పూనిక బాపట్లలోనే జరిగింది. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు ఇక్కడే బీజం పడింది. తెలుగు లిపి కూడ బాపట్ల జిల్లాలోనే పురుడు పోసుకొంది. భట్టిప్రోలు లిపే తెలుగు లిపికి మాతృక. బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు శాసనం తెలుగు లిపి చరిత్రకు సంబంధించిన అతి ముఖ్యమైన ఆధారం. ఈ భట్టిప్రోలు లిపి తెలుగు లిపిగ పరిణామం చెందింది. పద్యం పుట్టిన గడ్డ బాపట్ల జిల్లా. తెలుగు సాహిత్యంలో తొలి కిరణాలు బాపట్ల జిల్లా నుంచే ప్రసరించాయి. తెలుగు పద్య మహాసౌధానికి పునాది రాళ్ళు మోసిన వారు బాపట్ల జిల్లావారు. తెలుగులో మొట్టమొదటి పద్య శాసనం క్రీ.ఎ.శ.ఎ 848లో బాపట్ల జిల్లా లోని అద్దంకిలో లభ్యమైంది. ఇలా తెలుగుకు బాపట్ల కావ్యభాష హెూదా కల్పించింది. తెలుగు సాహిత్యం బాపట్ల జిల్లాలోనే ఓనమాలు దిద్దుకుంది. తెలుగువారి అస్తిత్వ వైభవానికి, స్వరాష్ట్ర ప్రతిపత్తికి, స్వాభిమానానికి, సాధికారతకు ప్రతీక తెలుగుతల్లి. ఈ తెలుగుతల్లి భావనకు అంకురార్పణ చేసినవారు మహాకవి రాయప్రోలు సుబ్బారావు. తెలుగువారి గొప్పదనాన్ని, చరిత్రను తెలియచెప్పి, బాపట్లకు చెందిన మహాకవి రాయప్రోలు సుబ్బారావు ప్రజల్లో ఆంధ్రోద్యమ స్ఫూర్తిని రగిల్చారు. తెలుగుతల్లి భావనకు రాయప్రోలు జీవం పోసి, బాపట్లను తెలుగుతల్లికి పుట్టినిల్లుగ తీర్చిదిద్దారు. తెలుగు భాషామతల్లి కంఠంలో మల్లెదండ వేశారు. అలాగే ఆంధ్రాభిమానాన్ని వెల్లువలా ప్రవహింపజేశారు. తన రచనల ద్వారా తెలుగువారిలో ఐక్యతను పెంపొందించారు. ఆంధ్ర మహాభారతాన్ని గట్టెక్కించిన ఎఱ్ఱాప్రగడ వంటి బాపట్లకు చెందిన ఎందరో ప్రాచీన కవులు తెలుగు సాహిత్యంలో సుస్థిరస్థానం సంపాదించుకున్నారు. ఆంధ్రవాఙ్మయ చరిత్రలో లేఖా సాహిత్యానికి శ్రీకారం చుట్టారు కనుపర్తి వరలక్ష్మమ్మ. తెలుగు వ్యాకరణ వికాసానికి బాపట్లకు చెందిన భాషా శాస్త్రవేత్తలు బూదరాజు రాధాకృష్ణ, బొడ్డుపల్లి పురుషోత్తంలు విశేషంగా పాటుబడ్డారు. ఈ విధంగా బాపట్లకు చెందిన ఎందరో సాహితీమూర్తులు తెలుగు భాషను సుసంపన్నం చేశారు. ఇలా బాపట్లజిల్లా తెలుగు భాషామతల్లి సేవలో తరించింది.



## అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం: ఏవో శిల్ప

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని మండల వ్యవసాయ అధికారి టి.శిల్ప అధ్యక్షతన వెలిగండ్ల మండల ప్రజా పరిషత్ ఆఫీసు నందు సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ జైనులాబ్దీన్ కొన్ని సాంకేతిక కారణాలతో ఈ పథకం అందని రైతులు ఈ నెల చివరి వరకు రెవెన్యూ అధికారులును సంప్రదించి సరి చేయించుకోవాలని తెలిపారు. ప్రకృతి విపత్తు సంభవించిన సమయాల్లో భీమా నమోదు చేసుకు న్న రైతులకు ఉపయోగంగా ఉంటుంది అన్నారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక, ఈ పంట నమోదు మొదలగు అంశా లపై వివరించారు. కార్యక్రమంలో ఏయంసి ఛైర్మన్ యా రవ. రమా శ్రీనివాస్, సింగిల్ విండో మెంబర్ బొప్పరాజు లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి. వెం కటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కేలం. ఇంద్ర భూపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండు భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారి పుల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

## కోలాహలంగా విఘ్నేశ్వర విగ్రహాల నిమజ్జనం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల పరిధిలో గత రెండు రోజులుగా భక్తుల పూజలందుకున్న వినాయక విగ్రహాలను గురువారం పలు గ్రామాలలో నీ భక్తులు స్వామివారి విగ్రహాలను నిమజ్జనం గావిం చారు. మధ్యాహ్నం నుంచి విగ్రహాలను ప్రత్యేక వాహనాలపై ప్రతిష్ఠించి మేళ తాళాలతో డిజె సౌండ్లతో, టపాసులు పేలుస్తూ కర్రసాము చేస్తూ స్వామివార్లను పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం దగ్గరలోనున్న వెల్లటూరు ఛానల్ లో స్వామివార్ల ప్రతిమలను నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం, ఐల వరంలో మాచర్ల వీరేంద్ర ఆధ్వర్యంలో పద్మశాలియ యువజన సంఘం,రజక సంఘం, కాపు సంఘం,తదితర యువకులు పాల్గొన్నారు.

# విద్యుత్తు అమరవీరులకు జోహార్లు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌ను కదిలించిన విద్యుత్ ఉద్యమానికి నేటికీ 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా హైదరాబాద్ బషీర్బాగ్ సెంటర్లో విద్యుత్తు ఉద్యమంలో సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాల స్వాములు నాటి చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అమరులయ్యారని వెలిగండ్ల మండల ప్రజా సంఘాల కన్వీనర్ రాయల మాలకొండయ్య అన్నారు. గురువారం వెలిగండ్ల బస్టాండ్ సెంటర్లో విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారికి నివాళులర్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బషీర్ బాగ్ విద్యుత్తు ఉద్యమంలో ఎందరికో బుల్లెట్టు గాయాలయ్యాయని, మరి కొంతమందికి గాయాలు అయ్యాయని, విద్యుత్తు సంస్కరణలు, ప్రజలపై భారాలు ప్రభుత్వ ప్రమాదకర విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు అమరులైన ముగ్గురు ప్రాణాల సాక్షిగా ప్రతి ఒక్కరు పూనుకోవాలని వారు పిలుపునిచ్చారు. కూటమీ ప్రభుత్వం విద్యుత్ బాదుడు తగ్గిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని, 14 నెలల కాలంలోనే సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై 15,485 కోట్ల అదనపు భారం వేసిందని, ఇది గాక 2019 బి24 సంవత్సరకాలంలో వినియోగిం చుకున్న విద్యుత్‌పై మరో 12,717 కోట్ల ట్రూ ఆఫ్ చార్జీలు వేయటానికి రంగన్న సిద్ధం చేసిందని, విద్యుత్తు సుంకాన్ని యూనిట్‌కి ఆరు పైసలు నుండి రూపాయికి పెంచుతూ చట్టబద్ధత కల్పించిందని, స్మార్ట్ మీటర్లతో స్మార్ట్‌గా దోపిడీకి పూనుకుంటు ఒదని,ఫ్రీ ఫెయిర్ పద్ధతిలో ముందుగానే బిల్లులు వసూలు చేయడం, మీటరుకు అయ్యే ఖర్చు ప్రజల నుండే దశలవారీగా వసూలు చేయటము, సమయాన్ని బట్టి అధిక చార్జీలు వసూలు చేయటం ద్వారా కొత్తరకం దోపిడీ మొదలైందని, ఈ భారాలతో పరిశ్రమలు, వ్యాపారాలు కూడా దెబ్బతింటున్నాయని, అభివృద్ధి మందగిస్తున్నదని, ఎందరో ఉపాధి కోల్పోతున్నారని, విద్యుత్తు ఉద్యో గుల ఉపాధి భద్రత కూడా ముప్పు వాటిల్లుతుందని ఈ నేపథ్యంలో సంస్కరణ లప్రమాదకర విధానాలపై, భారాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కండే బాలకృష్ణ, బాలు నర్సిరెడ్డి, అనిల్, అన్నపరెడ్డి తిరుపతిరెడ్డి, ఏసోబు, సామెల్, మౌలాలి, రూబేను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని చవితి వేడుకలు



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధతో వినాయక చవితి సందర్భంగా భక్తులు తమ గ్రామంలోని పొలాల్లో ఉన్న వివిధ పత్రులను తీసుకొని పూజా కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 21 పంచాయతీల్లో సుమారు 40 గణేష్ విగ్రహాలను మండపాల్లో చేర్చి పూజలు చేస్తున్నారు. ప్రతి మండపం దగ్గర ఈ 11 రోజులు అన్నదాన కార్యక్రమాన్ని ఆయా గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. స్థానిక వెలిగండ్ల బస్టాండ్‌లోని వినాయక విగ్రహం దగ్గర శుక్రవారం వెలిగండ్ల ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండలంలోని మొగులూరు, కంగనపాడు, కొటాలపల్లి, నాగులవరం, రాళ్లపల్లి, రామలింగాపురం, గన్నవరం, గణపతి విగ్రహాలను ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మూడు విజయాలు సాధించిన లక్ష్మీ చంద్రకళ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 14 ఏళ్లుగా తెలుగు సీఆర్టీగా పనిచేస్తున్న దీవి లక్ష్మీ చంద్రకళ ఇటీవల మూడు కీలక విజ యాలు సాధించారు. తాజాగా విడుదలైన ఏపీ మెగా డీఎస్సీ 2025లో, ఆమె తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా ఎం పిక అయ్యారు. అలాగే, మూడవ జోన్‌కు చెందిన తెలుగు టి జీ టీ(ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్) పోస్టు కు కూడా ఎంపిక అయ్యారు. అంతే కాకుండా, జూన్ 2025లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) నిర్వహించిన యూజీసీ నెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హత పొం దారు, పీహెచ్డీ అభ్యసించేందుకు అర్హతను కూడా పొం దారు. ఈ విజయాల వెనుక తన భర్త డాక్టర్ దారా విద్యా సాగర్ బాబు ప్రోత్సాహం, తల్లిదండ్రుల ఆశీర్వాదం ఎంతో ప్రధానమని లక్ష్మి చంద్రకళ చెప్పారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఆంధ్ర గోవాగా సూర్యలంక బీచ్‌ను అభివృద్ధి చేయాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: సూర్యలంక బీచ్‌ను 'ఆంధ్ర గోవా'గా తీర్చిదిద్దటానికి తగిన మౌలిక సదుపాయాల ఏర్పాటు ప్రతిపాదనలను 'మా–ఏపీ' వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ప్రతిపాదనల నకలును ముఖ్యమంత్రి, పర్యాటక శాఖామంత్రి,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ లకు పంపినట్లు ఆయన తెలిపారు. అనంతరం మరో దర్శకుడు శ్రీనివాస యాదవ్ తో కలసి సమావేశపు వివరాలను మీడియాకు వెల్లడించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సినీపరిశ్రమ అభివృద్ధిలో భాగంగా సూర్యలంక బీచ్ దగ్గర సినిమా షూటింగ్‌లు నిర్విరామంగా జరగటానికి పర్యాటక శాఖ ద్వారా అవసరమైన సెట్ లను నిర్మించవలసి ఉందన్నారు. మండువాలోగిలి ఇల్లు, పెంకుటిల్లు, ఇంట్లోనే మెట్లు ఉండెలా ఒక భవనం, మత్సకారుల ఇల్లు, పోలీస్ స్టేషన్, చిన్న హాస్పిటల్,కోర్టు, తదితర ఫ్లోర్‌లను కళాదర్శకుడి పర్యవేక్షణలో రూపొందించవలసిందిగా ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో ప్రకారంగా ఆంధ్ర ప్రదేశ్‌లో షూటింగ్‌లకు కావాల్సిన లొకేషన్లను ఉచితంగా నిర్మాణ సంస్థలకు అందజేస్తామనే ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో సూర్యలంకను సినిమా షూటింగ్‌ల హబ్‌గా ఏర్పాటు చేయమని దర్శకుడు దిలీప్ రాజా జిల్లా కలెక్టర్‌ను కోరారు. దర్శకుడు దిలీప్ రాజాతో మరో దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్, పిఆర్వో కిషోర్ తదితరులున్నారు.



## రైతులుకు గొడుగులు అందజేత

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి శాసన సభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు మంచి వ్యవసాయ సీజన్ అయినప్పటికీ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతు సంబరాలకు ట్రాక్టర్లు పెట్టిన రైతులకు 'గొడుగులు– టీ ప్లాస్కులు' పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, ఏడి జైలువుద్దీన్ ఏవో శిల్ప మేడం మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, పిఎసియస్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు కొండు విజయభాస్కర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య, మాజీ సర్పంచ్ సోము సౌడా రెడ్డి, ఎయంసి డైరెక్టర్ కూడాలి రోశయ్య ఇంకా ట్రాక్టర్స్ పెట్టిన రైతులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## జాళ్లపాలెంలో పోలీసులు దాష్టీకం

కొండేపి, మేజర్‌న్యూస్: చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే చట్ట వ్యతిరేకులుగా మారి ప్రజలపై దాడులు చేస్తుంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ముఖ్యంగా మహిళలు తమకు రక్షణ లేదండూ ఆక్రోశిస్తున్నారని వైకాపా మాజి మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. గురువారం కొండపి మండలంలోని పెదకండ్లగుంట పంచాయితీలోని జాళ్లపాలెం గ్రామంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు సురేష్ మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు చిన్నవి అయిన అధికార కూటమి ప్రభుత్వానికి విధేయుడుగా ఉండేందుకు తమన అధికారాన్ని ఉపయోగించి కొండపి సిఐ నాయకుల ప్రోత్సాహంతో ప్రజలపై దాడులు నిర్వహిస్తున్నాడన్నారు. ఇరు వర్గాల వారు రచ్చబండ స్థలం మాదిమాది అంటూ వివాదంతో కోర్టును ఆశ్రయించు కోవడం జరిగిందన్నారు. ఆ వివాదం కోర్టులో ఉండగా నే అధికార కూటమి ప్రభుత్వం గ్రామ నాయకులు తమ బలం చాటుకోవడానికి బలవంతంగా అరుగును తొలగించాలని అన్ని విషయాన్ని పోలీసులు దృష్టికి వెళ్లారని గ్రామస్థులు తెలిపారన్నారు. సిఐ, ఎన్ఐలు ముందస్తుగా ఆ గ్రామం లోని 11 మందిపై కేసులు పెట్టడం జ రిగిందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర నాయకులు డాకా పిచ్చిరెడ్డి, మండల కన్వీనర్ బచ్చుట కోటేశ్వ రరావు, నాయకులు భువనగిరి సత్యనారాయణ, మండల మాలకొండయ్య, వేముల రమేష్, మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండలంలోని నాయకులు, గ్రామా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదానీ స్మార్టు మీటర్లపై పోరాటం




దర్శి, మేజర్‌న్యూస్: ఉమ్మడి రాష్ట్రంలో విధ్యుత్తు చార్జీల పెంచ డానికి వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో జరిగిన పోరాటం హైదరాబాద్ బషీర్ బాగ్‌లో 3 గురు పోలీసుల తుఫాకీ తుటాలకు బలి అయ్యారని ఆ అమరల బలిదానం స్ఫూర్తితో నేడు వామపక్షాలు అదానీ స్మార్టు మీటర్లుకు, ట్రూ ఆఫ్ చార్జీలకు , విద్యుత్ ప్రవేటికరణకి వ్యతిరేంగా పోరాడతామని సిపియం దరిశి మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు అన్నారు. దరిశి గడియారం స్థంభం సెంటర్‌లో అమరవీరులైన బాలస్వామి , ఎస్.రామక్రిష్ణ , విస్టువర్ధన రెడ్డి చిత్రపటాలకు నివాళులర్పించారు. నేడు కూటమి ప్రభుత్వం స్మార్టు మీటర్లు , 7 రకాల ట్రూ ఆఫ్ చార్జీలు అమలు చేస్తున్నారని ఆ చార్జీలు రద్దు చేయాలన్నారు. ఈ సభలో సిపిఐ నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, కె.వి.పిచ్చయ్య, ఉప్పు నారాయణ, షేక్ కాలే బాషా, తాండవ లక్ష్మీ, పద్మావతి, సందు రంగమ్మ , చిట్లా ఆదినారాయణ, గర్నిపూడి జాన్, యం.యలమందారెడ్డి, ఇత్తడి కోటయ్య, రామ్ కోటిరెడ్డి, ఉప్పు మోహానరావు, అంజిబాబు, గోగు వెంకయ్య తదితరులు నివాళులు అర్పించి ప్రతిజ్ఞ చేశారు.

## వాడవాడలా వినాయకచవితి వేడుకలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలలో వినాయక చవితి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణేష్ ప్రతిమల ను ఏర్పాటు చేసి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు మండలంలో నల్లగల్లు గ్రామంలో 15 అడుగుల వినాయకుడి విగ్రహాన్ని విజయవాడలో కొనుగోలు చేసి మండపాన్ని ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో గణనాధునికి పూజలు నిర్వహించారు. గణేష్ మండపాలకు వివిధ రకాల పూల మాల తో శోభాయమానంగా అలంకరింపజేశారు. మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరింపజేశారు. వినాయకుని మండపాల వద్ద భక్తులు భజనలను నిర్వహించారు.

## గ్రామస్తులకు మొక్కలు పంపిణీ



దర్శి, మేజర్‌న్యూస్: చంద్రన్న పచ్చదనం కార్యక్రమంపోలవరం గ్రామంలో నిర్వహించారు. గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్ ఆదేశాలతో గురువు అచ్చెన్నాయుడు ఆసీసులతో,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు లకు,మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిటాల సురేష్ మాట్లాడుతూ, వాతావరణంలో సమతుల్యతగా ఉండాలి అంటే అందరూ మొక్కలు పెంచాలి అని, ఎండలు లేకుండా వాతావరణం బాగా ఉండాలి అన్న మొక్కలు పెంచాలి అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటడం చేయించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నంగి థామస్, రామారావు, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో.. జరగబోయే వినాయక నిమజ్జన సమయాల్లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. పోలీసుల ఆంక్షలు మేరకే కార్యక్రమాలు శాంతియుతంగా, సురక్షితంగా, సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రజలకు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు గురువారం ముఖ్య సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల వాగులు, వంకలు, నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భక్తులు వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు, వాగులు, వంకల్లో దిగరాదు. కల్వర్టులు, చప్టాలపై వరద నీరు పొంగి ప్రవహిస్తున్నప్పుడు వాటిని దాటే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లోనూ చేయకూడదు. ఇటువంటి నిర్లక్ష్యం వలన ప్రాణాలకు ముప్పు కలిగే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ, పోలీసులు సూచించిన సురక్షిత ప్రదేశాల్లోనే వినాయక నిమర్జనాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ విజయకుమార్





నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ టి. విజయ్ కుమార్ సౌత్ కోస్టల్ జిల్లాల్లోని ప్రకాశంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు, గుంటూరు, బాపట్ల, నెల్లూరు జిల్లాల ప్రాజెక్ట్ మేనేజర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో పాటు ప్రకాశం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి పాల్గొన్నారు. తొలుత మండలంలోని బి.నిడమానూరు గ్రామంలో రైతు ఎం. అనుపమ 7 ఎకరాల్లో పీఎండీఎస్ సాగును, అనంతరం పోతవరం గ్రామంలో పి. శేషారావు మొక్కజొన్న క్షేత్రాన్ని వీక్షించారు. తదుపరి రైతు సేవా కేంద్రంలో విజయ్‌కుమార్ రైతులతో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పర్యావరణానికి మేలు చేస్తుంది. రైతుల ఖర్చులు తగ్గి, మంచి లాభాలు వస్తాయి. రసాయన ఎరువులు, మందులు మానుకుని జైవ పద్ధతులు అవలంబించాలని సూచించారు. తరువాత ఒంగోలు మండలం కొప్పోలు గ్రామంలో మాధురి డ్రై ప్యాడి క్షేత్రాన్ని కూడా వీక్షించారు. అనంతరం కలెక్టరేట్ సిసి హాల్లో సౌత్ కోస్టల్ ఐదుజిల్లాల ప్రాజెక్ట్ మేనేజర్లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు.సీనియర్ టిఎల్ గోపీచంద్, సౌత్ కోస్టల్ జిల్లాల ప్రాజెక్ట్ మేనేజర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### రమేష్‌కు సతీవియోగం - పలువురు ప్రముఖులు పరామర్శ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: టిడిపి ఒంగోలు పార్లమెంటు కార్యనిర్వాహఖ కార్యనిర్వాహక కార్యదర్శి మానం రమేష్ సతీమణి మానం సుబ్బారత్నం (54) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న దర్శి నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్ లు మానం రమేష్‌ను గురువారం పరామర్శించారు. మనోధైర్యంగా ఉండాలని రమేష్ నీ ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షుడు మేదగం వెంకటేశ్వర రెడ్డి, మాజీ అధ్యక్షులు ఓబులు రెడ్డి,, క్లస్టర్ ఇన్చార్జి రాచ కొండ వెంకట రావు, పిన్నిక రమేష్ బాబు సొసైటీ అధ్యక్షులు గొంది రమణా రెడ్డి (సమర), వల్లభనేని సుబ్బయ్య, నీటి సంఘం ఉపాధ్యక్షుడు టి.శివ నాగిరెడ్డి, ఐ.శ్రీనివాస రెడ్డి, సునుం ఆదినారాయణ, వంగపల్లి నాగేశ్వర రావు, చాట్ల దాని, పలు గ్రామాల నాయకులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

### రేగులచెలక, చెన్నపునాయునిపల్లె గ్రామాలలో 'పొలంపిలుస్తుంది'

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్:మండలంలోని రేగులచెలక, చెన్నపునాయునిపల్లె గ్రామాలలో గురువారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు ఆయా గ్రామాలలో రైతులు వేసిన వరి, సజ్జ ఇతర పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణకు పలుసూచనలు చేశారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి ఈపంట నమోదు, ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం గురించి ఏఓ రైతులకు వివరించి వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లిస్తుందని రైతులు తమ గ్రామ రైతు సేవాకేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. ఏవో మధుబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రానైట్ లారీ బోల్తా తప్పిన పెద్ద ప్రమాదం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు డొంక సమీపంలో గల వంతెన వద్ద గ్రానైట్ లారీ పక్కన గల చిన్నపాటి చెరువులో బోల్తా పడింది అయితే ప్రమాదవశాత్తు ఎవ్వరికీ గాయాలు గురి కాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిపోయినది. గురువారం వేకువజామున 5 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. బద్వేల్ నుండి గుళ్ళపల్లికి గ్రానైట్ వైట్ స్టోన్ లోడుతో లారీ వెళ్తా ఈ ప్రమాదానికి గురైంది. మొదట లారీ డ్రైవర్ ముందు వైపున వెళుతున్న 108 వాహనాన్ని ఢీ కొట్టి సైడ్ కాలువలో పడిపోయినది. సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు సూచనలు మేరకు స్థానిక పోలీసులు సంఘటన ప్రాంతంలో ట్రాఫిక్కును పునరుద్ధరించే చర్యలు చేపట్టారు.

### విద్యుత్తు పోరాట అమరవీరుల ప్రతిజ్ఞ దినం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: వామ పక్షాల రాష్ట్ర పిలుపులో మేరకు సిపిఎం ఆధ్వర్యంలో మండలంలో విద్యుత్ పోరాట అమరవీరులు రామ కృష్ణ, విష్ణు వర్ధన్‌రెడ్డి, బాలస్వామిలకు గురువారం ఘనమైన నివాళులర్పించి, అమర వీరుల ప్రతిజ్ఞ చేశారు. ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ట్రూ అప్, సర్‌చార్జీలు వంటి వివిధ రూపాల్లో వేస్తున్న విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం ప్రాంతీయ కమిటీ నాయకులు కత్తి సుజాత, సిపిఎం నాయకులు వీసం విజయ్‌కుమార్, ఎం.లలితమ్మ, మల్లవరపు అంకమ్మరావు, శ్రీను, సుభాషిణి పాల్గొన్నారు.

### పొదుపు గ్రూపులకు 132 పెరటి కోళ్ల యూనిట్లు మంజూరు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొదుపు గ్రూపు సభ్యుల కోసం 132 పెరటి కోళ్ల యూనిట్లు మంజూరు అయ్యాయని వెలుగు ఏపీఎం గంటా విద్యాసాగర్ తెలిపారు. గురువారం పట్టణంలోని వెలుగు కార్యాలయ ఆవరణంలో సభ్యులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాభివృద్ధి, ఆహారం, ఆరోగ్యం, పోషణలో భాగంగా మహిళా సంఘాలకు పెరటి కోళ్ల యూనిట్లు రాయితీ కింద అందజేస్తున్నామన్నారు. త్వరలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా కోళ్ల యూనిట్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు.మూడు సమావేశాలకు హాజరు కాని విఓఏలకు జీతాలు నిలిపివేయడం జరుగుతోందన్నారు. ప్రోగ్రెస్ సక్రమంగా చేయని సీసీలకు నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు ఒరుగంటి సుబ్బమ్మ, కార్యదర్శి ఉమ్మడి పద్మ, సహాయ కార్యదర్శి విజయ, సీసీలు, విఓఏలు పాల్గొన్నారు.

### హెచ్ఐవి నియంత్రణ, మత్తు పదార్థాలపై అవగాహన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు సమగ్ర ఐఈసి ప్రచార రథం 2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో హెచ్.ఐ.వి అనగా ఏమి? అది ఎలా వ్యాప్తి చెందుతుంది. ఎలా వ్యాప్తి చెందదు. హెచ్.ఐ.వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధికి చికిత్స లేదు. నివారణ ఒక్కటే మార్గం. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలో తెలియచేయడం జరిగింది. క్షయవ్యాధి, సుఖవ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది. కండోమ్ ఉపయోగం గురించి ,హెచ్ ఐ వి/ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి తెలియ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవి, టీచర్లు వేణుగోపాల్, నాయక్, శాంతిశ్రీ, ఖదరాయ, హెచ్.ఓ.సి సిబ్బంది, ఓఆర్ డబ్ల్యూ భవాని, రిజ్వా, సునీత, 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



### విద్యార్థుల నైపుణ్యం అభినందనీయం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం అమరావతి క్వాంటం వ్యాలీ ఇంటర్నల్ హ్యాకథాన్–2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు హాజరయ్యారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డా.నజీర్‌జడ్జిగా విచ్చేసి విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి అమూల్యమైన సూచనలు అందించారు. మొత్తం 9టీములు తమ ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించాయి. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బృందాన్ని అభినందించారు. అధ్యాపక బృందం, విభాగాధిపతుల సమక్షంలో విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనికతో హ్యాకథాన్ విజయవంతంగా ముగిసిందని విద్యార్థుల ప్రతిభను ఇలాంటి హ్యాకథాన్లు విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మనం నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ డా.ఐ.హరీత, సిఎస్ఈ విభాగాధిపతి డా.జి.వెంకటేశ్వరి, స్పాక్స్ డా.జి.దివ్య, ఎం.అనిత హాజరై విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇంకుడుగుంతలపై అవగాహన సదస్సులు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో తేదీ 28 ఆగస్టు 2025 ఒక్కరోజు ఒక గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో రెండు గ్రామ సభలు చొప్పున 24 గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ఇంకుడు గుంట నిర్మాణము ప్రయోజనాలు పారిశుధ్యము వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగము సీజనల్ వ్యాధులు మొదలైన అంశాలపై చర్చించారు. ప్రజలను ఆరోగ్యం పట్ల అప్రమత్తం రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఈదుమూడి, మట్టిగుంట గ్రామాలలో జరిగిన గ్రామసభలలో ఎంపిడిఓ తేళ్ల రవికుమార్ పాల్గొన్నారు. అన్ని గ్రామాలలో 78 ఇంకుడు గుంటల నిర్మాణ పనులు ఈరోజు ప్రారంభించారు. ఈరోజు గ్రామ సభలలో కె. ప్రవీణ్ కుమార్ తహసీల్దార్, పి. వెంకట్రావు అగ్రికల్చర్ ఆఫీసర్, ఎంఈఓ రమణయ్య, ఏపిఎం, నరేంద్ర డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్ మరియు పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

